https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 239 | కర్నూలు | శనివారం, 13 జనవరి 2024

పేజీలు 9 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# అత్యంత పొడవైన సముద్ర సేతు

- అటల్ బ్రిడ్జికి ప్రధాని మోడీ ప్రారంభం

ముంబై, జనవరి12(శ్రీచక్ర):

దేశంలోనే అత్యంత పొడవైన సముద్రపు వంతెన అటల్ సేతుని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్‌గఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతూ ఈ బ్రిడ్జ్‌ని నిర్మించారు. సాధారణంగా ముంబయి నుంచి నవీ ముంబయికి చేరుకోవాలంటే గంటన్నర ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ వంతెన అందుబాటులోకి రావడం వల్ల 20 నిముషాల్లోనే చేరుకోవచ్చు. మొత్తం 21.8 కిలోమీటర్ల పొడవున్న ఈ వంతెనలో దాదాపు 16 కిలోమీటర్ల మేర నిర్మాణం అరేబియా సముద్రంపైనే ఉంటుంది. భూకంపాలు వచ్చినా చెక్కు చెదరకుండా ఉండేలా పటిష్ఠంగా ఈ వంతెనను నిర్మించారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.17,840 కోట్లు ఖర్చు చేసింది. ఆరు లేన్స్ ఉంటాయి. ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతోపాటు వాణిజ్య పరంగానూ ఇది ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు వెల్లడించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ జ్ఞాపకార్థం ప్రభుత్వం ఈ వంతెనకు అటల్ బ్రిడ్జి అని పేరు పెట్టింది. ప్రత్యేకత ఏంటంటే... ఈ వంతెనపై ఓపెన్ టోలింగ్ సిస్టమ్ ఉంటుంది. అంటే...వాహనం

(మిగతా 2వ పేజీలో..)





# పాఠ్య ప్రణాళికలో ఫ్యూచర్ స్కిల్స్ అంశం

- ఫైనాన్షియల్ లిటరసీలోనూ అవగాహన
- విద్యాశాకపై సమీక్షలో సిఎం జగన్ సూచన

అమరావతి, జనవరి12(శ్రీచక్ర):

ఫ్యూచర్ స్కిల్స్ అంశాన్ని పాఠ్య ప్రణాళికలో పొందుపరిచే కార్యక్రమాన్నీ త్వరగా పూర్తిచేయాలని సీఎం జగన్ అన్నారు. దీనిలో భాగంగా ఫైనాన్షియల్ లిటరసీలో కూడా విద్యార్థులకు అవగాహన



కల్పించాలనన్నారు. దీనివల్ల ఆర్థిక వ్యవహారాలపై అవగాహన ఏర్పడుతుందని సీఎం అన్నారు. 8వ తరగతి నుంచి ఒక స్జబెక్టుగా ఫ్యూచర్ స్కిల్స్ బోధించేందుకు చర్యలు తీసుకున్నా మన్న అధికారులు. ఇప్పటికే ఒక సెమిస్టర్‌కు సంబంధించి సిలబస్ రూపొందించామని అధికారులు వెల్లడించారు. విద్యాశాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్. సురేష్ కుమార్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. విద్యాశాఖలో అమలు చేస్తున్న పలు కార్యక్రమాల ప్రగతిని సీఎంకు అధికారులు వివరించారు. ఐబీ విద్యా బోధనపై సీఎం సమీక్షించారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఐబీ బోధనపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యాశాఖలో టీచర్ల సహా సిబ్బంది, అధికారులకు ఐబీ ప్రతినిధులు శిక్షణ ఇవ్వనున్నారు. టీచర్లు, ఎంఈఓలు, డీఈఓలు సహా సిబ్బంది శిక్షణ పొందనున్నారు. 2025?26 విద్యా సంవత్సరం నుంచి ఐబీ విద్యా బోధన ఒకటో తరగతితో ప్రారంభం కానుంది. ఐబీ.. జాయింట్ సర్టిఫికేషన్ ఇవ్వనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఫ్యూచర్ స్కిల్స్‌లో ముందడగుపై సీఎం సమీక్ష జరిపారు. ప్రతి మూడు పాఠశాలలకు ఫ్యూచర్ స్కిల్స్‌పై ఒక నిపుణుడు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు.. ఇప్పటికే 2066 మంది ఫ్యూచర్ స్కిల్స్ ఎక్స్‌పర్ట్‌లను వివిధ ఇంజనీరింగ్ కాలేజీల్లో గుర్తించామని వెల్లడించారు. వారికి గౌరవవేతనం చెల్లిస్తున్నామని అధికారులు తెలిపారు.

# దేశానికి ఆదర్శంగా యువత నిలవాలి

- స్వామి వివేకానంద స్ఫూర్తితో సాగాలి
- ఆయా రంగాల్లో ఉన్నత శిఖరాలు చేరాలి
- యువజనోత్సవాల్లో మంత్రి రోజా పిలుపు

విజయవాడ, జనవరి12(శ్రీచక్ర):

నేటి యువత దేశానికే ఆదర్శంగా నిలవాలని, యూత్ ఐకాన్ లుగా తయారవ్వాలని, స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్.కే. రోజా పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి జాతీయ యువజన దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. యువజన వేడుకలకు ముఖ్య అతిధిగా హజరైన మంత్రి రోజా మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని నేటి యువత అన్ని రంగాల్లో తమ ప్రాముఖ్యతను చాటుకోవాలని ఆకాంక్షించారు. స్వామి వివేకానంద ప్రసంగాలను ఆదర్శంగా తీసుకుని యువత ఆయా రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కడివెడు కబుర్ల కన్నా గరిటెడు ఆచరణ మేలు అని అన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్లు యువత శక్తిపై అపార నమ్మకాన్ని ఉంచి వారి అభ్యున్నతి కోసం మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని మంత్రి ఆర్.కె. రోజా తెలిపారు. స్వామి వివేకానంద యువతకు మార్గనిర్దేశం చేశారని, ఆయన ఆశయాలకు, ఆకాంక్షలకు, స్ఫూర్తికి అనుగుణంగా యువత నడిస్తే వారికి తిరుగుండదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్.కే. రోజా పేర్కొన్నారు. హిందూ యోగిగా స్వామి వివేకానంద మన దేశ సంస్కృతి,

(మిగతా 2వ పేజీలో..)



# ఢిల్లీ నుంచి దావోస్ పర్యటన

- పదిరోజుల పాటు సిఎం రేవంత్ టూర్

హైదరాబాద్, జనవరి12(శ్రీచక్ర):

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదిరోజుల పాటు తెలంగాణ బయట ఉండనున్నారు. ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే తదితరులతో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నారు. ఆ తర్వాత ఆదివారం ఉదయం మణిపూర్ వెళ్ళి రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన ఢిల్లీకి చేరుకుని అక్కడి నుంచే నేరుగా స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సమ్మిట్‌కు హాజరవుతారు. నాలుగైదు రోజుల పాటు అక్కడే ఉండి మరో మూడు రోజులు లండన్‌లో పర్యటిస్తారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రతి సంవత్సరం ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుంది. వివిధ దేశాల నుంచి పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు, మల్టీ నేషనల్ కంపెనీల కంపెనీల అధినేతలు, పెట్టుబడిదారులు హాజరవుతుంటారు. భారత్ నుంచి ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్ర, కుమారమంగళం బిర్లా, గౌతమ్ అదాని.. వంటి పారిశ్రామికవేత్తలు ఈ సదస్సుకు క్రమం తప్పకుండా హాజరవుతుంటారు. కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ సదస్సులో పాల్గొంటుంటారు. తమ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకుని రావడానికి ప్రయత్నాలు సాగిస్తుంటారు. ఈ ఏడాది దావోస్ సదస్సుకు రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు ఆయన దావోస్‌లో పర్యటిస్తారు. తెలంగాణకు విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ఉద్దేశంతో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సుతో పాటు లండన్ పర్యనటలో పాల్గొంటున్నారు. సీఎం రేవంత్ వెంట మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్, సీఎంఓ సెక్రటరీలు, ఓఎస్డీ తతదితరులు దావోస్ వెళ్తున్నారు. పది రోజుల తర్వాత తిరిగి ఈ నెల 23న సీఎం రేవంత్ నేతృత్వంలోని టీమ్ హైదరాబాద్‌కు తిరిగి వస్తుంది. ముఖ్యమంత్రిగా పాలన చేపట్టి నెల రోజులు దాటింది. తీరిక లేని షెడ్యూల్ తో బీజీగా ఉన్న రేవంత్ రెడ్డి తెలంగాణకు పెట్టుబడుల సాధన విషయంలో నిర్లక్ష్యం చూపించకూడదని అనుకున్నారు. దావోస్ అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సులో ప్రతీ సారి తెలంగాణ ప్రతినిధి బృందం పాల్గొంటూ ఉంటుంది. ఈ సారి మిస్ కాకూడదన్న ఉద్దేశంతో వెళ్లాలనుకుంటున్నారు. కీలకమైన ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నప్పటికీ.. ఆయన పది రోజుల పాటు విదేశీ పర్యటనకు వెళ్తున్నారు.

# ఆరోగ్యశ్రీ సేవలు ప్రతి ఒక్కరికీ తెలియచేయాలి

- గ్రామాల వారీగా ప్రజలకు తెలియచేయాలి
- సకాలంలో వైద్యం, మందులు అందేలా చేయాలి
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్ ఆదేశాలు

అమరావతి, జనవరి12(శ్రీచక్ర):

ఆరోగ్యశ్రీని ఎలా వినియోగించుకోవాలనేదానిపై ముమ్మరంగా ప్రచారం చేయాలని, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్య చికిత్సలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారికి సకాలంలో మందులు పంపిణీ చేయాలని, ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి అవసరమైన వారికి క్యాంప్‌ల ద్వారా వైద్యసేవలు అందించాలని సీఎం సూచించారు. వైద్య ఆరోగ్య శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సీఎస్ డాక్టర్ జవహర్ రెడ్డి, మంత్రి విడదల రజని, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్–2పై చర్చించారు. ముందు జాగ్రత్త అనేది చాలా ముఖ్యమని, గ్రామంలో ప్రతి ఇల్లూ మ్యాపింగ్ జరగాలి.. ప్రతి ఆరు నెలలకోసారి డేటా అప్డేట్ చేయాలన్న సీఎం.. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై అధికారులను ఆరా తీశారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ. 25 లక్షల వరకూ

(మిగతా 2వ పేజీలో..)



email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర


## సంపాదకీయం

# అయోధ్యను రాజకీయం చేయడం తగదు !

రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణం చెబుతుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు రముడిగురించి ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమ డింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌంద ర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా ధృఢమైన ద్వారాలుండేవి. ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశుసంపద వర్ధిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధారపడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను వినియోగించుకుంటూ వ్యవసా యాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. అగ్నిభయం, చోరభయం ఉండేవేకావు. పాడిపంటలతోనే కాక సహజవనరులు, ఖనిజపంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. ఆనాటి ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీజలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవుతుంది. ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు. అంతటి మహత్తు కలిగిన అయోధ్య కాలక్రమంలో దాడులకు గురయ్యింది. అయోధ్య అంటే రాముడు..అయోషధ్య అంటే రామయాణం.. ఇది భారతీయ ఇతిహాసగాథ. భారీతీయులు అందరికీ విడదీయరాని అనుబంధం కలిగిన విషయం. అయోధ్య అంటే భారతీయం.. అయోధ్య, కాశీ, మధుర అన్నవి భారత జాతి ఔన్నత్యానికి, అనుబంధానికి, ఆధ్యాత్మికతకు సంకేతాలు. వీటిని ఎవరు ఎందుకు వివాదం చేశారు. చరిత్ర చదివితే తెలుస్తుంది. ఈ దేశంపై ముష్కరుల దాడిలో పవిత్రమైన ఈ ప్రదేశాలు దాడికి గురయ్యాయి. మన జాతికి మాయని మచ్చగా మిగిలాయి. ఇందులో అయోధ్య ఒక్కటే కోర్టు సంకెళ్లు తెంచుకుని సర్వాంగసుందరమైన ఆలయంగా..అవతరించబోతున్నది. దీనిని రాజకీయం చేయడం కోసం కొందరు తెగించడం క్షమించరాని విషయం. అయోధ్యలో ఆలయం పూర్తి కావస్తున్న తరుణంలో 22న ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నారు. భారతీయులు అంతా ఎంతో ఉత్సుకతో ఎదురుచూస్తున్న వేళ కొందరు తమ కుత్సిత బుద్ధిని ప్రదర్శించారు. అయోధ్య ఆలయ ప్రతిష్టాపనకు రావాలని కాంగ్రెస్ పెద్దలకు ఆహ్వానం పంపితే..రాజకీయ ప్రకటనలు చేసి తప్పించుకోవడం దారుణం. ఇదేదో బిజెపి, ఆర్ఎస్ఎస్ కార్యక్రమంగా అభివర్ణించడం దారుణం కాక మరోటి కాదు. ఇది భారతజాతికి సంబంధించిన కార్యక్రమం. ఇందులో బిజెపి ముందువరసలో ఉండవచ్చుగాక..కానీ ఇది ప్రజలకు సంబంధించిన విషయం. విషయంలో వందల ఏళ్లుగా అన్యాయం జరుగుతున్నా.. నోరుమెదప కుండా.. ఓటు బ్యాంక్ రాజకీయాలకు పరిమితం అయిన వారు ఇప్పుడు మాట్లాడుతున్న తీరు హిందూ మతాన్ని అవమానించేదిగా ఉంది. రాముడిని అవమానించేదిగా ఉంది. కాంగ్రెస్ నేతలు ప్రతిష్టాపనకు వెళ్లడం ద్వారా గొప్ప మనసును చాటుకోలేక పోయారు. ఇకపోతే కొందరు మతాచార్యులు కూడా ఏవో కారణాలతో రాలేమని చెప్పడంతో ఒరిగిందేమీ లేదు. రామాలయంలో 22న రాముడి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తాను రావడం లేదని పూరీ శంకరాచార్య స్వామి నిశ్చలానంద చెప్పారు. భవిష్యత్‌లో అయోధ్య వెళ్లి రాముడిని సందర్శిస్తానని అన్నారు. ఇకపోతే హైదరాబాద్ ఎంపి ఓవైసీ కూడా నోరు పారేసుకున్నారు. వందల ఏళ్లుగా ప్రార్థనలు చేస్తున్న ప్రాంతం మనది కాకుండా పోతోందని రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారు. అయోధ్య బాబర్ సంస్థానం కాదు. బాబరు ఈ దేశంపై దాడి చేసిన దుర్మార్గుడు అన్న విషయం ఓవైసీ గుర్తిస్తే మంచిది. ఇక్కడ రాజకీయాలు పక్కనపెట్టి అంతా అయోధ్య గురించే ఆలోచించాలి అయితే అయోధ్య రథయాత్ర చేపట్టిన బిజెపి అగ్రనేత ఎల్‌కె అద్వానీకి ఆహ్వానం ఇస్తూనే అసలు కార్యక్రమానికి రావద్దని చెప్పినట్లు నిర్వాహకులు ప్రకటించారు. అద్వానీ (96), మురళీమనోహర్ జోషి(90) లాంటిపెద్దవారు వచ్చి ఇబ్బందిపడతారని అందువల్లనే రావద్దని చెప్పామని అంటున్నారు. అలాంటప్పుడు వారిని ప్రత్యేకంగా తీసుకుని వెళ్లాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉంది. ఇకపోతే రామాలయ ప్రతిష్టాపన గురించి కాంగ్రెస్ చేసిన వ్యాఖ్యలే తీవ్రంగా ఉన్నాయి. రాజకీయ పార్టీగా వారు వెళ్లాలి. ఇది అందరి కార్యక్రమని చెప్పాలి. మమతా బెనర్జీ కూడా వెళ్లనని ప్రకటించారు. ఈ క్రమంలో అందరూ ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఇది మోడీ వ్యక్తిగత కార్యక్రమం ఎంతమాత్రం కాదు. వచ్చే ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బిజెపి చూస్తున్నదనే విమర్శలను కాంగ్రెస్ చేయడం కూడా తగదు. వారుకూడా రాముడి పేరుతో ముందుకు సాగితే మంచి ఫలితాలు రవచ్చేమో..!

# అత్యంత పొడవైన సముద్ర సేతు

(మొదటి పేజీ తరువాయి)

ఆగకుండానే ఆ టోల్ గేట్‌ని దాటుకుంటూ వెళ్లిపోవచ్చు. ఆటోమెటిక్‌గా టోల్ ఛార్జీలు డెబిట్ అయిపోతాయి. టోల్ ధర రూ.250గా నిర్ణయించారు. 2016లో ప్రధాని నరేంద్ర మోదీ ఈ ప్రాజెక్ట్‌కి శంకుస్థాపన చేశారు. దాదాపు ఏడేళ్ల పాటు శ్రమించి దీన్ని పూర్తి చేశారు. ముంబయి ఎయిర్‌పోర్ట్‌కి, జవహర్‌లాల్ ఎయిర్‌పోర్ట్‌ని లింక్ చేయనుంది ఈ వంతెన. అయితే..బైక్‌లు, ఆటోలు, ట్రాక్టర్‌లకు మాత్రం ఈ బ్రిడ్జ్‌పై అనుమతి లేదు. ముంబై: దేశంలోనే అతిపెద్ద సముద్ర వంతెన 'అటల్ బిహారి వాజ్‌పేయి సెవ్రి-న్వశేవ అటల్ సేతు' ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శుక్రవారంనాడు ప్రారంభించారు. పట్టణ రవాణా మౌలిక సదుపాయాలు, అనుసంధానాన్ని పటిష్టం చేసి ప్రజలకు రాకపోకల సౌకర్యాన్ని సులభతరం చేయాలనే ప్రధాని విజన్‌లో భాగంగా ఈ వంతెన నిర్మాణం జరిగింది. 2016 డిసెంబర్‌లో ఈ బ్రిడ్జికి మోదీ శంకుస్థాపన చేశారు. రూ.17,840 కోట్ల వ్యయంతో నిర్మించిన 21.8 కిలోమీటర్ల సిక్స్ లేన్ బ్రిడ్జి ఇది.ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, నవీ ముంబై అంతర్జాతీయ విమానాల మధ్య వేగవంతమైన కనెక్టివిటీ ఉంటుంది. పుణెళి, గోవా, దక్షిమ భారతదేశానికి కూడా తక్కువ సమయంలో ప్రయాణించవచ్చు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింగ్ ద్వారా నాలుగు చక్రాల వాహనాలు గంటకు 100 కిలోమీటర్ల వేగంగా ప్రయాణించే వీలుంది. మోటార్ బైక్‌లు, ఆటో రిక్షాలు, ట్రాక్టర్లు ఈ బ్రిడ్జిపై అనుమతించరు. ప్రాజెక్టు కారణంగా ఆవాసం కోల్పోయిన మత్స్యకారులకు ప్రభుత్వం పరిహారం అందిస్తోంది రాష్ట్రంలో రూ.30,500 కోట్లకు పైగా విలువైన పలు ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ప్రధాని మహారాష్ట్రలో పర్యటిస్తున్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నాసిక్‌లోని తపోవన్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రీయ యువ మహోత్సవ్‌ను ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రారంభించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఈరోజు నుంచి 16వ తేదీ వరకూ ఏటా జాతీయ యువజన ఉత్సవాలను దేశమంతటా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మహారాష్ట్ర ఈ ఉత్సవాలకు ఆతిథ్యం ఇస్తోంది. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, ఈరోజు భారతదేశంలోని యువశక్తిని చాటే రోజని, బానిసత్వం రోజుల్లో దేశానికి కొత్త శక్తిని నింపిన స్వామి వివేకానందకు అంకితమని అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. భారతదేశంలో నారీశక్తిని చాటిన రాజమాత జిజాబాయ్ జయంతి కూడా ఇదేరోజని చెప్పారు. ప్రధాని తన పర్యటనలో భాగంగా నాసిక్‌లో రోడ్‌షో నిర్వహించారు. నగంరోలని శ్రీ కాలారామ్ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# దేశానికి ఆదర్శంగా యువత నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

సాంప్రదాయాల ఔన్నత్యాన్ని విదేశాల్లో చాటి చెప్పిన తొలి వ్యక్తి అని కొనియాడారు. స్వామి వివేకానంద స్థాపించిన రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్ లు నేడు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నాయని వివరించారు.అందుకనే 120 సంవత్సరాల తరువాత కూడా స్వామి వివేకానంద గొప్పతనాన్ని ఇప్పటికీ చెప్పుకుంటు న్నామన్నారు. స్వామి వివేకానంద మన దేశంలో జన్మించటం మనం చేసుకున్న అదృష్టమని మంత్రి ఆర్. కె. రోజా పేర్కొన్నారు. నేటి యువత మందలో ఒకరిగా కాదు వందలో ఒకరిగా నిలవటానికి వారి వారి రంగాల్లో విశేష కృషి చేయాలని కోరారు. స్వామి వివేకానంద సముద్ర కెరటం నాకు ఆదర్శమన్నారని, అంటే ప్రయత్నం చేసి ఓడిపోవచ్చు కాని ప్రయత్నం చేయటంలోనే ఓడిపోకూడదని, యువత తమ జీవితంలో ఒక గోల్ నిర్ణయించుకుని నిరంతరం శ్రమిస్తే విజయం తథ్యమని మంత్రి ఆర్. కె. రోజా అన్నారు.స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామని, అలాగే ఈ ఏడాది థీమ్ యూత్ ఫర్ డిజిటల్ ఇండియా గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిదన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన యువజనోత్సవ పోటీల్లో ప్రధమంగా నిలిచిన విజేలందరినీ, ఈ ఏడాది నాసిక్ లో నిర్వహించే జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొనటానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుంచి 16 వరకు మహారాష్ట్రలోని నాసిక్ లో నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాల్లో ప్రతిభ చూపి మన రాష్టానికి మరిన్నీ బహుమతులు తీసుకురావాలని మంత్రి ఆర్.కె. రోజా కోరారు. రండి-మెల్కోండి-లక్ష్యాన్ని చేరుకోండి అన్న స్వామి వివేకానంద స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. యువతకు మార్గనిర్దేశకులు స్వామి వివేకానంద అని అన్నారు. యువత అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రభుత్వం దేశంలోనే మన ముందు వరుసలో ఉండటం గర్వకారణమని, అందుకు మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కు ధన్యవాదాలు తెలిపారు. ఆడుదాం ఆంధ్రాకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని పేర్కొన్నారు. యువత మానసిక వికాసం, శారీరక ధారుఢ్యం పెంచుకోవాలని ఎమ్మెల్యే విష్ణు కోరారు.యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న స్వామి వివేకానంద జీవితానికి సంబంధించిన నాలుగు చిన్న కథలను విద్యార్థులకు వివరించి అందులోనుంచి సమయస్ఫూర్తి, శారీరక బలం, మానసిక బలం, ధైర్యం ప్రాముఖ్యతను యువతకు వివరించారు. ఈ నాలుగు జీవితంలో భాగం చేసుకోవాలని అప్పుడే యువత తమ లక్ష్యాన్ని మరింత త్వరగా చేరుకుంటారన్నారు. స్వామి వివేకానంద దేశ భవిష్యత్ గురించి కూడా చెప్పారని రాబోయే తరాలు మన సంస్కృతికి, సాంప్రదాయలకు పెద్దపీట వేస్తారని అన్నారని గుర్తుచేశారు. రామకృష్ణ మిషన్ స్వామిజీ తాతా మహారాజ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప దేశభక్తుడని, ఆయన రచనలు యువతకు ఆదర్శమని అన్నారు. స్వామి వివేకానంద యువతకు దిక్సూచి అని కొనియాడారు. భారతదేశం గొప్పతనాన్ని తెలుచుకోవాలంటే వివేకానందుడి జీవితాన్ని చదివితే తెలుస్తుందన్నారు. సనాతన ధర్మం గొప్ప తనాన్ని నేటి యువత గుర్తించాలన్నారు. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి అతిధులు ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించిన యువజనోత్సవాల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందచేశారు. అలాగే యువజన శాఖ ఆధ్వర్యంలో అధికారులు మంత్రి రోజాను ఘనంగా సత్కరించారు. ఈ ఏడాది మన రాష్ట్రం సాధించిన లా÷-జగ్గ÷స్ట్ యూత్ ఐకాన్ ఫెస్టివల్ అవార్డును మంత్రి రోజా యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్నకు అందచేశారు. వేదికపై చెస్ మాస్టర్ ఎం. లలిత్ బాబును మంత్రి రోజా శాలువా, పూలామాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ కమిషనర్ కె. శారదాదేవి, డిప్యూటీ మేయర్ ఎ. శైలజారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ షేక్. ఆసీఫ్, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పి. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ సేవలు ప్రతి ఒక్కరికీ తెలియచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వైద్యసేవలు, ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదని.. సమీక్షలో మరోసారి సీఎం స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ వినియోగంపై ముమ్మరంగా ప్రచారం చేయాలని, ఆరోగ్యశ్రీ సేవలను ఎలా వినియోగించు కోవాలన్న అంశంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెగా ఆరోగ్యశ్రీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ స్టేటస్‌ను అధికారులు వివరించారు. నిర్ణీత టార్గెట్‌లోగా ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ స్టేటస్ వివరించారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ. 25 లక్షల వరకూ వైద్యసేవలు అందుతున్నాయి. ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదు ఈ సమాచారం తెలియని వారు ఉండకూడదని సిఎం అన్నారు. నెట్ వర్క్ ఆస్పత్రులకు ఎలా వెళ్లాలన్న విషయం ప్రతి ఒక్కరికీ తెలియాలన్నారు. అవేర్‌నెస్ అనేది పెంచాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పొందాలి అనేది బాగా అవేర్‌నెస్ పెరగాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష అమలు, పురోగతిని సీఎంకు వివరించిన అధికారులు, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూతనిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న దానిపై నిరంతరం సమీక్ష చేయాలన్నారు. ప్రివెంటివ్ కేర్ అనేది ముఖ్యం, ప్రతి ఇంటిని జల్లెడ పట్టి క్యాంపుల ద్వారా అవసరమైన వారికి వైద్యసేవలు అందాలని జగన్ అన్నారు. గ్రామాన్ని జల్లెడ పట్టాలి, ప్రతి ఆరునెలలకోసారి ఇది జరగాలన్నారు. ఏ గ్రామంలో ఎంతమందికి బీపీ, షుగర్ ఉన్నాయి, ఎంతమంది అనారోగ్యంతో బాధపడుతున్నారు, వారికి అందే వైద్యసేవలు తదితర డేటా మ్యాపింగ్ అనేది జరగాలన్నారు. ప్రతి 6 నెలలకోసారి మీ రికార్డులు అప్డేట్ చేయాలన్నారు. గ్రామంలో 100 శాతం జరగాలి, ఎక్కడైనా ఆరోగ్యశ్రీ కార్డు మిస్ అయినా వారికి కూడా వైద్యం అందాలని అన్నారు. ప్రైమరీ ఇన్వెస్టిగేషన్ లో ఐడెంట్గి÷ చేసిన వారికి రీకన్ఫర్మేషన్ టెస్ట్‌లు చేయండని అన్నారు. ప్రతి సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని డ్రైవ్ చేయాలన్నారు. పబ్లిక్ అవేర్‌నెస్‌పై మరింత ఫోకస్ పెట్టాలన్నారు. నూతన మెడికల్ కాలేజీలకు సంబంధించిన స్టేటస్‌ను అధికారులు వివరించారు. వాటికి అవసరమైన ఎక్విప్‌మెంట్‌పై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. జిల్లాల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష 2 స్టేటస్ వివరించిన అధికారులు, మొత్తం 1338 క్యాంప్‌లు నిర్వహించగా, క్యాంప్‌లలో స్పాట్ టెస్టింగ్ 98,210 మందికి నిర్వహించినట్లు, 4,27,910 మంది ఓపీ ద్వారా వైద్యసేవలు పొందారని అన్నారు. విశాఖలో మెంటల్ కేర్ ఆసుపత్రి, విజయవాడ, తిరుపతిలో సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్స్, రీజనల్ డ్రగ్ స్టోర్స్, తిరుపతి ఎస్‌వి మెడికల్ కాలేజ్‌లో పీజీ మెన్స్ హాస్టల్, అనంతపురం జీజీహెచ్‌లో బర్న్స్ వార్డ్, కర్నూలులో స్టేట్ క్యాన్సర్ ఇన్సిటిట్యూట్, జీఎంసీ కర్నూలులో ఎగ్జామినేషన్ హాల్ ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయని అధికారులు వివరించారు.



# ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి





- హెచ్ఐవి బాధితులతో అల్పాహార విందులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

**కర్నూలు, జనవరి, 12 (శ్రీచక్ర) :**

ఎయిడ్స్ రహిత సమాజం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హెచ్ ఐ వి బాధితులతో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అల్పహార విందు లో పాల్గొన్నారు.. వారితో కలిసి కలెక్టర్ సహ పంక్తిలో అల్పాహారం తీసుకోవడం విశేషం... ఈ కార్యక్రమం లో పాల్గొని ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష వద్దు అనే సందేశాన్ని సమాజానికి అందించారు.. ఈ కార్యక్రమంలో నగర మేయర్ బి.వై.రామయ్య కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన ఎంతో అవసరమని ఈ వ్యాధిని అరికట్టడానికి మందులు వున్నాయన్నారు. ఈ వ్యాధి నివారణకు ముందుగా వ్యాధిగ్రస్తులకు భరోసా కల్పిస్తే పూర్తిగా నివారించవచ్చన్నారు. ఎయిడ్స్ నివారణ లేని వ్యాధిగా చూడకూడదన్నారు. బిఫి, షుగర్, క్యాన్సర్ తరహాలో హెచ్ఐవి అనేది ఒక వ్యాధి అని దీనికి చికిత్స ఉందన్నారు. ఇలాంటి వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వంతో పాటు వివిధ సంస్థలు, ఎన్జీఓలు సంపూర్ణ సహాకారం అందిస్తున్నాయన్నారు. ఈ వ్యాధి కలిగిన పిల్లలు చక్కగా చదవాలని మంచి భవిష్యత్ గురించి ఆలోచించాలన్నారు. ఈ వ్యాధి ఒకరి నుండి మరోకరికి సంక్రమించే అవకాశం వున్నందున తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలో ఎఆర్టి కేంద్రాల పనితీరు బాగుందని వీటి సేవలు మరింత వినియోగించుకొని జిల్లాలో హెచ్ఐవిను నిర్మూలించేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు కూడా మనతో సమానమని తెలిపేందుకు గాను వారితో కలిసి అల్పాహారం చేయడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ అల్పాహార ఏర్పాటుకు ముందుకు వచ్చిన ఎన్జీఓ నాగరాజును జిల్లా కలెక్టర్ అభినందించారు. నగర మేయర్ బివై.రామయ్య మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు దైనందిన జీవితంలో చక్కటి క్రమశిక్షణతో మందులు తీసుకుంటే ఏలాంటి సమస్యలు ఉండవన్నారు. ఈ వ్యాధి వున్న వారికి చక్కటి వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వ్యాధి సోకినంత మాత్రాన భయపడకూడదని ఈలాంటి వారిపట్ల ప్రభుత్వం సంపూర్ణ సహాకారం వుంటుందన్నారు. వ్యాధిగ్రస్తులతో కలిసి అల్పాహారం చేయడం చాలా సంతోషమని ఇందుకు కృషి చేసిన సాయి ఆదరణ సేవా ట్రస్టు సభ్యులు జి.నాగరాజు యాదవ్ ను దుశాలువ మరియు జ్ఞాపికతో సత్కరించారు. ఇదే విధంగా అందరూ ముందుకు వచ్చి వారికి చేయూతను ఇవ్వాలన్నారు. అనంతరం ఎయిడ్స్ నిర్మూలన పోస్టర్లను ఆవిష్కరించి బాధితులకు పౌస్టికాహార కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా లెప్రసి,ఎయిడ్స్, క్షయ నియంత్రణ అధికారి ఎల్.భాస్కర్, ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మి, మైనారిటీ సంక్షేమ అధికారి సభిహా పర్వీన్, డా.ఉమాదేవి, డాక్టర్ మల్లికార్జున రెడ్డి, జిల్లా ప్రోగ్రామ్ మేనెజర్ అలీ హైదర్, నేస్తం పాజిటివ్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షురాలు సుధారాణి, ఏపీశాక్స్ పార్టనర్స్, స్వచ్చంద సంస్థల సిబ్బంది, దాత విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కేంద్రం పంపిన రూ.988 కోట్లు నిధులు దొంగిలించాలని చూస్తోంది రాష్ట్ర ప్రభుత్వం

- ఆంధ్రప్రదేశ్ పంచాయతి రాజ్ ఛాంబర్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి



**కర్నూలు, జనవరి 12(శ్రీచక్ర) :**

తాజాగా దొంగిలించిన రూ.600 కోట్ల 4రోజులలో మా గ్రామ పంచాయతీల మండల పరిషత్తుల,జిల్లా పరిషత్‌ల ఖాతాల్లో జమ చేయాలనీ లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలతో కలిసి తాడేపల్లిలోని పంచాయతీరాజ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించి మా తడాఖాను రాష్ట్ర ప్రభుత్వానికి రుచి చూపిస్తామని ఒక ప్రకటనలో బిర్రు ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 12, 918 గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం ద్వారా 2022౼23వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండవ విడత నిధులు 988 కోట్ల రూపాయలను తాజాగా 4 రోజుల క్రితం సర్పంచులకు, ఎంపిటిసి లకు ,జడ్పిటిసి లకు, ఎంపీపీ లకు ,జిల్లా పరిషత్ చైర్మన్ లకు ఇవ్వమని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినట్లు మాకు స్పష్టంగా కేంద్ర ప్రభుత్వ అధికారుల నుంచి సమాచారం తెలిసినది. కానీ కేంద్రం పంపిన 988 కోట్ల రూపాయలలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం 393 కోట్ల రూపాయలు మాత్రమే ద్వారా మా గ్రామ పంచాయతీ %ాఖీమీా% ఖాతాల్లో జమ చేసినది.కానీ మిగిలిన 600 కోట్ల రూపాయలను మా పంచాయతీలకు ఇవ్వకుండా దొంగిలించి దారి మళ్లించి వేసినది. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ దారుణాన్ని మా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం తీవ్రంగా ఖండిస్తూ వ్యతిరేకిస్తోంది. గతంలో కూడా ఐదే విధంగా 8629 కొట్ల రూపాయలని రాష్ట్ర ప్రభుత్వం దొంగిలించిన విషయం అందరికీ తెలిసిందే. రూ.8629కోట్ల తిరిగి మా గ్రామ పంచాయతీ లకు ఇవ్వాలని మేము పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్న విషయం అందరికి తెలిసిందే. ఆ నిధులు ఇవ్వక పోగా తాజాగా రూ.600కొట్లు దొంగిలించడం దారుణం అన్నారు. తాజాగా మరియు పాత దొంగిలించిన నిధులు జమ చేసేంతవరకు ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ మరియు రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో పోరాటాన్ని ఆపే ప్రసక్తి లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నరు.

## యువతను మోసం చేసిన సీఎం జగన్

- తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి





**పెద్దకడబూరు, జనవరి, 12 (శ్రీచక్ర) :**

రాష్ట్రంలో యువతను అన్ని విధాలా మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని హెచ్ మురవణి సమీపంలో ఉన్న మిరప పొలాల్లో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన పొలంలో మిరప పంట తీస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాదయాత్రలో నేను అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబ్ క్యాలెండరు విడుదల చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఐదు జనవరిలు వచ్చినా ఒక్క ఉద్యోగానికి కూడా నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో యువతను గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపానీయాలకు బానిస చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం పరిపాలనలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో ఎలాంటి పరిశ్రమలు రాకుండా యువతకు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు ఇస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి లేక గుంటూరు, హైదరాబాద్ నగరాలకు వలసలు వెళుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో యువత జగన్ కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగు యువత పాల్గొన్నారు.

## అంజీరాతో ఆరోగ్యం సరే.. నష్టాలేంటో తెలుసా?

అంజీరా పండులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. దీన్ని తినడం వల్ల శరీరంలో రక్తహీనత తొలగిపోతుంది. అత్తి పండ్లను పండు, డ్రై ఫ్రూట్‌గా తీసుకోవడం మంచిది. అయితే అత్తి పండ్లను తినడం వల్ల కలిగే లాభాలు, నష్టాలేంటో ఓ సారి పరిశీలిద్దాం.. జీర్ణవ్యవస్థకు మేలు చేస్తుంది: అత్తి పండ్లలో అనేక పోషకాలు ఉన్నాయి, ఇందులో పుష్కలంగా ఫైబర్ కూడా ఉంటుంది. దీని కారణంగా కడుపులో గ్యాస్. మలబద్ధకం వంటి సమస్య ఉండదు దీన్ని తినడం వల్ల పొట్ట సులభంగా క్లియర్ అవుతుంది.

## ఎస్జె డబ్ల్యూహెచ్ఆర్సి సేవలు అభినందనీయం

- నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన కర్నూలు టీడీపీ ఇంచార్జి టిజి భరత్



**కర్నూలు, జనవరి 12(శ్రీచక్ర) :**

సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టిజీ భారత్ శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అడుగడుగునా అంతరించిపోతున్న మానవ హక్కుల పరిరక్షణ కోసం, సోసియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంస్థ ప్రతినిధులు, జాతీయ చైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్, కర్నూలు జిల్లా మహిళా విభాగం ఛైర్పర్సన్ డా. అంబడిపూడి మారుతి చేస్తున్న సేవలు చాలా అభినందనీయం అని అన్నారు. తమ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల ప్రకారం తాము కూడా కర్నూలు ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్నాము అన్నారు. తాము కూడా హ్యూమన్ రైట్స్ ప్రతినిధులకు సహకారంగా ఉంటామని హామీ ఇచ్చారు. కర్నూలు జిల్లా మహిళా విభాగం ఛైర్పర్సన్ డా. అంబడిపూడి మారుతి మాట్లాడుతూ తమ జాతీయ ఛైర్మెన్ డా. కొప్పుల విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా ప్రజలకు ఎక్కడ హక్కుల ఉల్లంఘన జరిగినా తాము అండగా ఉండి, లీగల్ గా అలాగే సామాజిక పరంగా తమ సేవలు అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు అలోచించి ఓటు వేసి సరైన నాయకత్వాన్ని తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. నేటి సమాజంలో అడుగడుగునా హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని, చట్టాన్ని గౌరవించి తాము ముందుకు వెళ్తామని, ప్రజలకు తాము లీగల్ సర్వీస్ ఇవ్వడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం వైస్ ఛైర్మెన్ మున్ని, టీడీపీ వైస్ ప్రెసిడెంట్ సౌభాగ్య, బిసి సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, 48 వార్డు ఇంచార్జి మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## నోటీసు ప్రతులను దహనం చేసిన అంగన్‌వాడీలు

**పెద్దకడబూరు, జనవరి 12 (శ్రీచక్ర) :**



అంగన్వాడీలు విధులలోకి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటీసులను శుక్రవారం పెద్దకడబూరు మండలంలోని చిన్న తుంళం గ్రామంలో అంగన్వాడీలు ప్రధాన వీధిలో మంటల్లో దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు హనుమంతు మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్వాడీలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని కోరారు. అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలని తెలిపారు. వేతనాలు పెంచాలని నెల రోజులుగా అంగన్వాడీలు వివిధ రీతులలో ఆందోళనలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వంలో ఉలుకు పలుకు లేదని విమర్శించారు. తక్షణమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించి అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## స్వామి వివేకానందుని జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన



**కర్నూలు, జనవరి,12 (శ్రీచక్ర) :**

స్వామి వివేకానందుని జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పేర్కొన్నారు. శుక్రవారం రాజ్ విహార్ సెంటర్ లో జాతీయ యువజన దినోత్సవం మరియు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 12 వ తేదీన స్వామి వివేకానంద జయంతిని జరుపుకుంటామని అన్నారు.ఇదే రోజున వివేకానందునికి యువతతో లోతైన అనుబంధం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం "జాతీయ యువజన దినోత్సవం" గా ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు వివేకానంద ఎన్నో విజయ రహస్యాలను అందరితోనూ పంచుకున్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశం మనదే అని దేశాబివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని, వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి యువత పాటుపడాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. యువత అందరూ స్వామి వివేకానందుని మార్గంలో పయనించి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రపంచంలో ప్రతి ఒక్క దేశం, ప్రతి ఒక్క వ్యక్తి స్వామి వివేకానందుడిని ఎంతగానో గౌరవిస్తారని దానికి కారణం వివేకానంద భారతదేశం తరుపున అమెరికా వెళ్లి తన యొక్క మాట తీరుతో అక్కడి ప్రజలందరీ చేత శభాష్ అనిపించుకున్నారని జిల్లా కలెక్టర్ తెలిపారు.. మన దేశంలోని ఆధ్యాత్మిక విషయాల గురించి, సనాతన ధర్మం గురించి విశ్వానికి ఎంతో చక్కగా వివారించారని పేర్కొన్నారు.. ఆయన ఆలోచనలు, ఆశయాలను అనుసరించిన వారి యొక్క వ్యక్తిత్వం ఖచ్చితంగా మారుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వివేకానందుడు యువతకు ప్రేరణనిచ్చే సూక్తులు, స్ఫూర్తివంతమైన సందేశాలను జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సిఈఓ పివి రమణ, రిటైర్డ్ డాక్టర్ మోక్షేశ్వరుడు, నగరంలోని వివిధ విద్యాసంస్థల అధినేతలు తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలో చిలకడదుంప తినడం వలన కలిగే ప్రయోజనాలు..?

చిలకడదుంప ఎక్కువగా చలికాలంలో వస్తుంటాయి. వీటిని ఈ కాలంలో తినడం వలన మన ఆరోగ్యానికి చాలా మంచిది. చిలకడదుంపలను డైరెక్ట్ గా ఉడికించుకొని తినవచ్చు లేదా కాల్చుకొని తినవచ్చు.అలాగే కూర, ఫ్రై, సాంబార్ లో కూడా వాడుకోవచ్చు. ఉడికించుకొని తింటేనే ఎక్కువ రుచిగా ఉంటాయి. ఇది తియ్యగా, రుచిగా కూడా ఉంటుంది. పిల్లలకు సాయంత్రం సమయంలో స్నాక్స్ కింద దీనిని పెట్టవచ్చు.

# పోరెడ్డి సుజాత ఫౌండేషన్ తరపున మరిన్ని సేవలు చేయాలి

● ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 12 (శ్రీచక్ర) :

పోరెడ్డి సుజాత ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వ్యవస్థాపకులు పోరెడ్డి నరసింహారెడ్డి. చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్ల శివ ప్రసాద్ రెడ్డి ప్రశంసించారు శుక్రవారం బొల్లవరంలోని శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణంలో సంక్రాంతి సందర్భంగా వార్డు ప్రజలకు చీరల పంపిణీ కార్యక్రమం పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి. పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరెడ్డి నరసింహారెడ్డి తనకు ఒకటవ వార్డు ప్రజలకు ఆప్తుడని డబ్బు గురించి కాకుండా కేవలం నైతిక విలువలు సేవ తత్పరిత తో జీవించే వ్యక్తి అని కొనియాడారు భార్య చనిపోయిన తర్వాత భర్త జీవితం చాలా ధృపరంగా ఉంటుందని కానీ పోరెడ్డి నరసింహారెడ్డి మాత్రం ఆయన సతీమణి మరణించిన తర్వాత ఆమె జ్ఞాపకాలతో జీవిస్తూ కుటుంబ సభ్యులతో కలసి ఆ లోటును మరచి బాధ్యతగల వ్యక్తిగా పరోపకారంగా సుజాత ఫౌండేషన్ పేరుతో ట్రస్టును ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు ఆమె పేరు మీద చేస్తూ ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు పోరెడ్డి కుమారులు కూడా భవిష్యత్తులో ఈ ఫౌండేషన్ సేవలను మరింత విస్తరించాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు పోరెడ్డి సుజాత జన్మదిన సందర్భంగా మార్చి 20వ తేదీన ఒకటో వార్డుకు సంబంధించి ఏ ఇంటిలో ఆడపిల్ల జన్మించిన ఆ అమ్మాయి వివాహ సమయానికి కొంత డబ్బు చేతికి వచ్చేలా ఫిక్స్ డిపాజిట్ చేయాలని ఆయన ఈ సందర్భంగా పోరాడి కుటుంబ సభ్యులకు సూచించారు మార్చి 20, నుంచి 2025 మార్చి వరకు సుజాత శుభమస్తు పేరుతో ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు, వార్డు ప్రజలకు సంక్రాంతి సందర్భంగా దాదాపు 2000 మందికి చీరలు పంపిణీ చేయడం, కార్యక్రమంలో తనను భాగస్వాములు చేయడం తనకు ఎంతో ఆనందకరమన్నారు, ఈ సందర్భంగా వార్డు ప్రజలకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల క్రితం తన సతీమణి పోరెడ్డి సుజాత మరణించడం బాధాకరమని ఆమె భౌతికంగా తమ మధ్య లేకపోయినా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల మనసులో జీవించి ఉండాలని ఆకాంక్షతో పోరెడ్డి సుజాత ఫౌండేషన్ ప్రారంభించాలని ఆయన వివరించారు, రామాపురంలో రెండు ఎకరాల తన స్థలంలో ఎవరైనా ఫౌండేషన్ వారు వృద్ధాశ్రమం నిర్వహిస్తే తాను సహకరిస్తానని ఆయన తెలిపారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, శ్రీశైలం బోర్డు మెంబర్ రామలక్ష్మ, బొల్లవరం వెంకటేశ్వర స్వామి చైర్మన్ గోన ప్రభాకర్ రెడ్డి, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,పోరెడ్డి సందీప్ రెడ్డి,పట్టన మహిళ అధ్యక్షురాలు కోనేటి సునంద, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులు కాకర్ల నాగ శేషారెడ్డి,వైసీపీ నాయకులు పాతకోట బలరామిరెడ్డి, ఒకటో వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, గరిశపాటి లక్ష్మీదేవి,షేక్ కమల్ భాష, వరికుటి ఓబులరెడ్డి,వైసీపీ నాయకులు అగ్గారపు శ్రీనివాసులు,మీగడ చంద్రశేఖర్ రెడ్డి.బండారు సూర్యనారాయణ, రాయపు రెడ్డి,మల్లికార్జున యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే యువతకు భవిష్యత్తు

● కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్

కర్నూలు, జనవరి 12(శ్రీచక్ర) :




వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిస్తేనే యువతకు భవిష్యత్తు ఉంటుందని కర్నూలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. శుక్రవారం ఆయన మౌర్య ఇన్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం, జనసేన ప్రభుత్వంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేపట్టిన రా కదలిరా కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన వస్తోందన్నారు. పెరిగిపోయిన నిత్యవసర వస్తువుల ధరలు, కరెంటు చార్జీలు, పన్నులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితులు చూస్తున్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ధరలు నియంత్రణలో ఉంటాయన్న భరోసా ప్రజలకు ఇస్తున్నామని తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేయకుండా సొంత రాష్ట్రంలోనే పని చేసుకునే పరిస్థితులు ఉంటాయన్నారు. యువత భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ గ్యారెంటీ ఇస్తుందన్నారు. ఇక కర్నూల్లో ప్రస్తుతం ప్రజలు పడుతున్న ఇబ్బందులు తీరాలంటే వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరుతున్నట్లు చెప్పారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉద్దేశంతోనే తాను రాజకీయాల్లో ఉన్నానని టి.జి భరత్ తెలిపారు.

## బార్ అసోసియేషన్ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి



కర్నూలు, జనవరి 12(శ్రీచక్ర) :

నగరంలో జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాశెట్టి శ్రీనివాసులు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాల వేసి, తదనంతరం మాట్లాడుతూ.. భారతదేశ ఖ్యాతిని ఖండంతరాలకు ఇముడింపజేసిన వివేకనందుడే యువతకు స్ఫూర్తి ప్రధాత "కెరటం నాకు ఆదర్శం లేచి పడుతున్నందుకు కాదు పడినా లేస్తున్నందుకు...నేటి యువతరానికి వివేకనంద చెప్పినటువంటి మాటలే ఎంతో స్ఫూర్తిదాయకం వ్యక్తిగత జీవితంలో తమ సాధించాల్సినటువంటి గమ్యంలో ఎదురైనటువంటి ఓటమి అవరోధలను దాటడానికి ఆయన మాటలు స్ఫూర్తితో ఎంతోమంది అత్యున్నత స్థాయికి చేరుకోవడం జరిగింది కాబట్టి యువ శక్తితోనే జాతీయ శక్తి దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది... ప్రస్తుతం ప్రభుత్వం నిరుద్యోగులకు సరైన ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోవడం వల్ల... చాలామంది యువత తొందరగా డబ్బు సంపాదించాలని దురుద్దేశంతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. యువత తప్పుదోవ పట్టకుండా వారిని మంచి మార్గంలో నడిపించే విధంగా న్యాయవాదుల పత్ర ఈ సమాజంలో ఎంతో అవసరమని ఈ సందర్భంగా గుర్తు చేశారు.సోషల్ ఇంజనీర్లుగా సమాజానికి దిశా దశ చూపించే బాధ్యత న్యాయవాదులమైన మన అందరిపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ న్యాయవాదులు మల్లికార్జున్ రెడ్డి, బడే సాబ్, రామకృష్ణ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే సాధనతో సంపూర్ణ ఆరోగ్యం



కర్నూలు స్పోర్ట్స్, జనవరి 12 (శ్రీచక్ర) :

యూనివర్సల్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్డియాలజిస్ట్ డాక్టర్ పి. చంద్రశేఖర్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కరాటే, ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల రోగాలు దరి చేరవన్నారు. అలాగే ఈ క్రీడల్లో సాధన చేయడం వల్ల ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపిక శక్తి, సాహసం పెరుగుతుందన్నారు. అనంతరం అర్హత సాధించిన కరాటే క్రీడాకారులకు కలర్ బెల్టులు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ టి. శ్రీనివాసులు, సుధాకర్, చిన్న శ్రీనివాసులు, క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

## చట్ట సభల్లో సవరించకుండా ఎస్ఈబి అధికారులపై దురుసుగా ప్రవర్తించడం ఏమిటి

● టీడీపీ ఇన్‌చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 12 (శ్రీచక్ర) :




అధికార పార్టీ ఎమ్మెల్యే గా స ీ ఎం ద్వారా కానీ, అసెంబ్లీలో కానీ మద్యం పాలసీ విషయంలో చట్ట సవరణ చేయవచ్చు కదా అని టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టిబి రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం ఏసీబీ కార్యాలయం నందు ఎమ్మెల్యే రాచమల్లు అధికారులపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, అధికారం చేతుల్లో పెట్టుకుని శాసనసభ ద్వారా చట్టాలు మార్చగల ప్రభుత్వం, ఇలా అధికారులపై అవాక్కులు చివాక్కులు పేలటమే కాకుండా, దుర్భాషలాడటం తప్పు అని దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు తీరు రాష్ట్రవ్యాప్తంగా సర్వత్ర చర్చనీయాంశంగా మారిందని, అధికారులు కూడా ముక్కును వేలేసుకునే విధంగా అభద్రతాభావాన్ని కల్పిస్తూ చేసిన వ్యాఖ్యలు, తీవ్ర పదజాలం ఉపయోగించి ముద్దాయిని బయటికి తీసుకు వచ్చిన తీరును ఆయన తప్పు పట్టారు. అధికారులను తీవ్ర పదజాలంతో దూషించడమే కాకుండా, వారి ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే నే తప్పు పట్టారని, మద్యపాన విధానాన్ని అమలు చేసింది వైసీపీ ప్రభుత్వమేనని, ఇది ఎమ్మెల్యే రాచమల్లు మరిచారా అని ప్రశ్నించారు. సంఘటనపై వెంటనే ప్రొద్దుటూరు ఏ.ఎస్.పి, ఎన్నికల సంఘానికి, అలాగే ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే రాచమల్లు తీరుపై ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

## మద్యం పాలసీ లోపాలు తెలిపి, ప్రజలకు మేలు చేసేందుకు ఎస్ఈబి కార్యాలయానికి వెళ్లా

● ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, జనవరి 12 (శ్రీచక్ర) :

ప్రజల పక్షాన మద్యం పాలసీలో వున్న లోపాలు తెలిపేందుకే ఎస్ఈబి కార్యాలయానికి వెళ్లానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మద్యం పాలసీలో లోపాలున్నాయంటూ, ప్రజలకు ఉన్న సమస్యను ఎస్.ఈ.బి అధికారులకు తెలపాలన్న సదుద్దేశంతోనే తాను ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కార్యాలయానికి వెళ్లినట్లు వివరించారు. చట్టాన్ని సవరణ చేయాలని డిమాండ్ చేసిన ఆయన, గురువారం జరిగిన సంఘటనకు, తాను ప్రవర్తించిన తీరు, మాట్లాడిన విధానం, ఎస్పీ స్థాయి అధికారిపై తాను చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ కోరుతున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు పత్రికాముఖంగా తెలియజేశారు. తాను ఒక బాధ్యత గల వ్యక్తిని అని అయితే నిన్న జరిగిన సంఘటన, వ్యవహరించిన తీరు, మాట్లాడిన మాటలు, సబబు కాదని అలా తాను వ్యవహరించి ఉండకూడదని, అయితే తన వాడుక భాషా ప్రయోగం, పదజాలం ద్రోల్లి అలా మాట్లాడవలసి వచ్చిందని తన మాటలు అధికారులకు బాధ కలిగించి ఉంటే క్షమాపణ కోరుతున్నట్లు ఆయన తెలిపారు. కడప జిల్లా పోలీసు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు తమ బాధ్యతలు చక్కగా నిర్వహిస్తున్నట్లు ఆయన కితాబిచ్చారు.

## స్వామి వివేకానంద 161వ జయంతి

● ఘనంగా నివాళులర్పించిన డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డిఎం ఓబులేసు

కడప సిటీ, జనవరి 12 (శ్రీచక్ర) :



శాస్త్రీయ హేతువాద సామ్య వాది స్వామి వివేకానంద అని డివై ఎఫ్ఐ నగర కార్యదర్శి డిఎం ఓబు లేసు కొనియాడారు. నేడు బీజేపీ, దాని అనుబంధ సంఘాలు స్వామి వివేకానందను హిందూ మతానికి ప్రతీకగా చూపుతున్నారు. కానీ వివేకనందుడు ఎన్నడూ కూడా మత విద్వేషానికి పాల్పడ లేదు. మానవత్వంమే గొప్పదని సాటి, మనిషిని ద్వేషిస్తూ, మరోవైపు ఆవుల్ని, గోవుల్ని రక్షిస్తామనడం అవివేకం అని ఆ చర్యను తీవ్రంగా ఖండిస్తానని హెచ్చరించారు. అటువంటి గొప్ప వ్యక్తి పేరు చెప్పుకుంటున్న నేటి బీజేపీ, దాని అనుబంద సంఘాలు గో రక్షణ పేరుతో ఎటువంటి దుర్మార్గాలకు పాల్పడుతున్నాయనేది మనం గమనిస్తూనే వున్నాం. ఈ సంఘటన ఆధారంగా స్వామి వివేకానంద భావాలను మనం వాస్తవాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## తన ప్రభుత్వ నిబంధనలపైనే ఎమ్మెల్యే విమర్శలా



● మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 12 (శ్రీచక్ర) :

ఎస్ఈబి అధికారులతో ఎమ్మెల్యే రాచమల్లు ప్రవర్తించిన తీరు బాధాకరమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్ఈబి అధికారులు తమ వృత్తిలో భాగంగా కేసులు నమోదు చేస్తే, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఎక్సైజ్ అధికారుల పట్ల ప్రవర్తించిన తీరు సరైన విధానం కాదన్నారు. చట్ట సవరణ చేసే అధికారం వారి ప్రభుత్వ చేతిలో పెట్టుకొని అధికారులపై జులుం ప్రదర్శిస్తే ఎలా అని ప్రశ్నించారు. వైసిపి నాయకులు విచ్చలవిడిగా రాష్ట్రాన్ని దోచుకుంటుండగా, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు అధికారులపై మాట్లాడిన తీరును, అధికారులు నీతిమంతులుగా లేరన్న ఎమ్మెల్యే తాను ఎంత నీతిగా ఉన్నాడో ఒకసారి తనకు తాను ప్రశ్నించుకోవాలని, రాత్రి పగలు తేడా లేకుండా నియోజకవర్గంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ, క్రికెట్ బెట్టింగ్, మట్కా లాంటి అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించిన ఎమ్మెల్యే రాచమల్లు అవినీతిని ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తాను ఎంత నీతిపరుడో ఎమ్మెల్యే ఆలోచించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ పట్టణాధ్యక్షులు ఘంటసాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలలో సమర్థవంతంగా పని చేద్దాం






● జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

కడప, జనవరి 12 (శ్రీచక్ర) :

రానున్న సార్వత్రిక ఎన్నికలలో అన్ని విభాగాలు కలిసి సమర్థవంతంగా పని చేద్దామని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పోలీసు, సెబ్, ఆర్టీఏ, అటవీశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికలు శాంతియుతంగా జరిగేలా ప్రణాళికా బద్దంగా అన్నిరకాల ముందస్తు చర్యలు చేపడదామన్నారు. స్టాటిక్ చెక్ పోస్టులు, డైనమిక్ చెక్ పోస్టులలో సమన్వయంతో పని చేద్దామన్నారు. బెల్టు దుకాణాలు జిల్లాలో ఉండకూడదు. అక్రమంగా నగదు, బంగారు ఆభరణాల తరలింపు జరుగకూడదన్నారు. ఎన్ డి పి ఎల్, డి పి ఎల్ నిబంధనల ప్రకారం సీజ్ చేయాలి. ఉన్నది ఉన్నట్లు సీజ్ చేసి వేగవంతంగా డిస్పోజల్ చేయాలి. కేసు నమోదు, నిందితుల అరెస్టు అంతా చట్టపరంగా జరగాలి. తరలింపుదారులతో పాటు మూలమైన కింగ్ పిన్ లను కూడా వదలొద్దని, నాటు సారా, గంజాయి సీజ్ చేయాలని ఆదేశించారు. పి.డి యాక్టుకు అర్హులైన వారిని ఐడెంటిఫై చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న నగదు సీజ్, తదనంతర ప్రక్రియ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అటవీశాఖ పరిధిలోని మెటీరియల్ కూడా అక్రమంగా రవాణా జరుగరాదన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ కె.ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ డి.టి.సి మురళి, అటవీ, రవాణా, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర ఫుట్ బాల్ టోర్నమెంట్ విజేత చింతూరు

● ద్వితీయ స్థానంలో డోర్నకల్ జట్టు





చింతూరు, జనవరి12(శ్రీచక్ర) :

చింతూరులో జరిగిన అంతర్ రాష్ట్ర ఫుట్ బాల్ టోర్నమెంట్ లో చింతూరు జట్టు విజయకేతనం ఎగరవేసింది.రన్నర్ గా డోర్నకల్ జట్టు నిలిచింది.ఈ టోర్నమెంట్ లో 8 జట్లు పాల్గొనగా ఫైనల్ కు చింతూరు,డోర్నకల్ జట్లు చేరుకున్నాయి.ఈ రెండు జట్ల మధ్య శుక్రవారం జరిగిన హెూరాహెూరి పోరులో చింతూరు జట్టు విజేతగా నిలిచింది.విజేతగా నిలిచిన చింతూరు జట్టుకు ట్రోఫీ తో పాటు 30 వేల రూపాయలు బహుమతిని మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి,చింతూరు ఎఎస్పీ రాహుల్ మీనా అందించడం జరిగింది.రన్నర్ గా నిలిచిన డోర్నకల్ జట్టుకు 20 వేల రూపాయలు బహుమతి గా ఇవ్వడం జరిగింది.తూర్పు మన్యంలోని ఆదివాసీలు క్రీడల్లో మరింతగా రాణించాలని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి అన్నారు. క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందించడం జరుగుతుందని అన్నారు. చింతూరు నందు ఫుట్ బాల్ టోర్నమెంట్ నిర్వహించడం పట్ల నిర్వాహకులను మండల ప్రజానీకం అభినందించడం జరిగింది.

## మధుమేహ వ్యాధిగ్రస్తులు ఏ పండ్లు తినకూడదో తెలుసా..?

మధుమేహం ఒక తీవ్రమైన ఆరోగ్య సమస్య. దాని ప్రమాదం అన్ని వయసుల ప్రజలలో సంవత్సరానికి పెరుగుతోంది. మధుమేహం అనేది రక్తంలో చక్కెరలో అనియంత్రిత పెరుగుదల సమస్య. ఇది శరీరంలోని అనేక అవయవాలపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను కలిగిస్తుంది. అందుకే షుగర్ లెవల్స్‌ను నియంత్రించేందుకు కొన్ని చర్యలను సీరియస్‌గా పాటించాలని ఆరోగ్య నిపుణులు అందరికీ సూచిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న మధుమేహ ప్రమాదాల గురించి ప్రజలను అప్రమత్తం చేయడం, నివారణ చర్యల గురించి వారికి అవగాహన కల్పించడం కోసం ప్రతి సంవత్సరం నవంబర్ 14న ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని జరుపుకుంటారు. డయాబెటిక్ పేషెంట్లు తరచుగా ఆహార పదార్థాల గురించి అయోమయంలో ఉంటారు. ముఖ్యంగా ఏ పండ్లు తినాలి, ఏది తినకూడదు? అని ఆలోచిస్తూ ఉంటారు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఏ పండ్లు ఉపయోగపడతాయో తెలుసుకుందాం? పండ్లలో ఉండే ఫైబర్ (కరిగే,కరగని రెండూ) జీర్ణక్రియను మందగించడం ద్వారా రక్తంలో చక్కెర పెరుగుదలను నిరోధించడంలో సహాయపడుతుంది. ఇది కొవ్వు, కొలెస్ట్రాల్ శోషణను కూడా పరిమితం చేస్తుంది. అందుకే డయాబెటిక్ పేషెంట్లు తమ డైట్‌లో పీచు పదార్థాలు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని నిపుణులు సూచించారు. ఇవి బ్లడ్ షుగర్, కొలెస్ట్రాల్ రెండింటినీ అదుపులో ఉంచుతాయి. కరిగే ఫైబర్ యాపిల్స్, అరటిపండ్లు, బ్రస్సెల్స్ మొలకలు, అవకాడోలలో లభిస్తుంది.

## కోడిపందాలు, పేకాట ఆడితే కఠిన చర్యలు

● మేదినరావుపాలెంలో పేకాట శిబిరంపై పోలీసుల దాడి

● 126 మంది బైండోవర్ కేసులు నమోదు

● దెందులూరు ఎస్ఐ కే.స్వామి



దెందులూరు, జనవరి 12 (శ్రీచక్ర) :

మండలంలో పేకాట కోడిపందాలు వంటి జూద క్రీడల ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని దెందులూరు ఎస్ఐ కే.స్వామి అన్నారు. శుక్రవారం మేదినరావు పాలెం గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 16 వేల రెండు వందల రూపాయలు సీజ్ చేసామని తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రశాంతి మేరీ ఆదేశాల మేరకు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్, సిఐ శ్రీనివాస్ సూచనల మేరకు కోడిపందాలు పేకాటలపై ప్రత్యేకమైన దృష్టి సారించడం జరిగిందని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు 126 బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ఐ స్వామి అన్నారు. సంక్రాంతి సందర్భంగా గ్రామాలలో కోడిపందాలు, పేకాట, గుండాట నిర్వహిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో పోలీసు పికెట్ ఏర్పాటు చేయడం జరిగిందని జూద క్రీడల వైపు వెళ్లకుండా యువత సాంప్రదాయ ఆటల వైపు దృష్టి సారించాలని సూచించారు.

## 'సేవ'కు వందనం!

● మండల ప్రజల అభిమానం పొందుతున్న " సింగమనేని అరవింద్ యాదవ్.."

జలదంకి, జనవరి13 (శ్రీచక్ర) :

కడుపు నిండిన వారికి పంచ పరమాన్నాలు పెట్టేదానికన్నా ఆకలిగా ఉన్నవారికి సమయానికి కడుపునిండా పట్టెడు అన్నం పెడితే అదే నిజమైన సేవకు దర్పణం పడుతుంది.. "ప్రార్థించే పెదవుల కన్నా.. సాయం చేసే చేతులు మిన్న" అన్న స్ఫూర్తికి జర్నలిస్ట్ సింగమనేని అరవింద్ యాదవ్ భాష్యం చెప్పారు. విధి వంచితులైన ఆ కుటుంబంలో యజమాని పక్షవాతంతో బాధపడుతుంటే వారి ఇద్దరు కుమారులు పుట్టుకతోనే శారీరిక, మానసిక వికలాంగుడిగా జీవిస్తున్నారు. పసుపులేటి చంగయ్య లక్ష్మి నిరుపేద దంపతులు చామదల గ్రామంలో జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులు పుట్టుకతోనే శారీరిక మానసిక వికలాంగులు వారికీ వైద్య ఖర్చులకు డబ్బులు లేక తల్లి చాలా ఇబ్బంది పడ్డారు. కూలి నాలి చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మందులు కొనిచ్చేవారు. ఒక ప్రక్క పేదరికం మరో పక్క తన భర్తకి, బిడ్డల కి మందులు కొనిచ్చే స్తోమతలేక ఆ తల్లి కన్నీటి పర్వతం అవుతున్నారు. ఈవిషయం వింజమూరు కి చెందిన జర్నలిస్ట్ ఫకీరయ్య దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన అరవింద్ ద్వారా 5వేల రూపాయలు బాలుడు చేతికి ఇవ్వటంతో ఆ నిరుపేద తల్లి ఆనందం వ్యక్తం చేశారు. ఆ డబ్బులతో బాబుకు మందులు కొనటానికి వస్తాయని కన్నీళ్లు తుడుచుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి నిరుపేదలకు సేవ చేసినప్పుడేకదా నిజమైన సేవకు నిర్వచనం.



## కడప, నంద్యాల డెమో రైలును రేణిగుంట వరకు నడపటం అభినందనీసయం

● మడగలం ప్రసాద్, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ

కడప సిటీ, జనవరి 12 (శ్రీ చక్ర) :



కడప ప్రజలకు మెరుగైన రైల్వే ప్రయాణలు మరింత అందుబాటులోకి రావాలని సూపర్ ఫస్ట్ రైళ్లను కూడా ప్రధాన ప్రాంతాలలో రాజంపేట, ఓబులవారిపల్లి, కోడూరు ప్రాంతాలలో ఆపాలని, ఆర్‌సీపీ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ప్రజలకు ఉత్తమమైన సేవలందిస్తున్నటు వంటి భారత రైల్వే సంస్థను కొనియాడారు. పైన తెలిపినటువంటి స్టేజిలో కూడా ఈ డెమో రైళ్లను ఆపి, ఆ ప్రాంత ప్రజలకు కూడా అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆర్సీపీ నగర కార్యదర్శి,కార్య వర్గ సభ్యులు పాల్గొన్నారు అని మడగలం ప్రసాద్ అన్నారు.

## చిన్న సింగన పల్లెలో ఘనంగా గజ పూజ మహెూత్సవం





ప్రొద్దుటూరు, జనవరి 12 (శ్రీచక్ర) :

దువ్వూరు మండలం లోని చిన్న సింగన పల్లె గ్రామంలో శ్రీరామ మహిళా కోలాట బృందం చిన్న సింగన పల్లెలో గజపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో గత 100 రోజుల నుండి కోలాటంను గురువులు ఏ. రామచంద్రుడు,నాగార్జున ల ఆధ్వర్యంలో మహిళలకు కోలాటం నేర్పించారు. గ్రామంలో శ్రీ శ్రీ రామ మహిళా కోలాట బృందం వారు దాదాపు 40 మంది పిల్లలు, మహిళలకు కోలాటం నేర్పించ డం జరిగిందని, వీరికి కోలాటం లో పూర్తిస్థాయి గా నైపుణ్యం తీసుక రావడం జరిగిందని గురువు రామచంద్రుడు వివరిం చారు. శుక్రవారం రాత్రి పూజ కార్యక్రమం నిర్వహించామని ఆయన తెలిపారు. సమాజంలో మహిళలు అన్ని స్థానాల్లో ముందుండారని, కళా నైపుణ్యంలో స్త్రీలు, పురుషుల కన్నా తక్కువ ఏమి కాదని ఈ కళలకు నిదర్శమని ఆయన కొనియా డారు. కోలాటం వేసే పర్ణశాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు .ఈ కోలాటం పండుగ వాతావరణంలానిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించటానికి గ్రామస్తులే కాకుండా మండలవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జలదంకి మండల రైతాంగానికి సాగునీరు అందించండి

● ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కోరిన

● వైసిపి రైతు విభాగం అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి



జలదంకి, జనవరి13 (శ్రీచక్ర) :

కావలి కాలువ ద్వారా సోమశిల జలాలను జలదంకి మండల రైతాంగానికి పూర్తిస్థాయిలో అందించి మండల రైతులను కాపాడాలని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని జలదంకి మండల వైసీపీ రైతు విభాగ అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం ఉదయగిరి నియోజకవర్గంలోని పి పి ఆర్ వాటర్ ప్లాంట్ ల ప్రారంభోత్సవానికి వచ్చిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డితో కలిసి జలదంకి మండల వైసీపీ రైతు అధ్యక్షులు గండు కృష్ణారెడ్డి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని చెరువులు, మేజర్ కాలువలు, చెప్పలేరు, చీకటి వాగు, నేరెళ్ల వాగు లకి సోమశిల జలాలను విడుదల చేసి జలదంకి మండల రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

email: sreechakratelugu@gmail.com

శ్రీచక్ర

రాజమండ్రి

# అంగన్‌వాడీలకు వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా మద్దతు

- పార్టీ కన్వీనర్, ఎండి మున్వర్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు న్యూటన్



**భీమవరం, జనవరి 12 (శ్రీచక్ర) :**

అంగన్వాడీ కార్యకర్తలు గత 32 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం చాలా సోషనీయమని శోచనీయమని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా పశ్చిమగోదావరి జిల్లా కన్వీనర్, ఎండి మున్వర్, భీమవరం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు న్యూటన్‌లు వాపోయారు. శుక్రవారం భీమవరంలో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున వారి యొక్క సంపూర్ణ మద్దతు, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు గైడ్లైన్స్ ప్రకారం కనీస వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే అంగన్వాడీలు చేస్తున్న న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం అర్థవంతమైన చర్చలు జరిపి వారికి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని పేర్కొన్నారు. అలాగే ఎస్ మా లాంటి చట్టాలను వారిపై ప్రయోగించడం సరైనది కాదని ప్రజాస్వామ్యంలో ప్రజలు తమకు కలిగిన కష్టాలను ప్రభుత్వంతో కాకపోతే ఇంకెవరితో చెప్పుకుంటారని అన్నారు అలాగే ఉద్యోగస్తులను ఇబ్బంది పెట్టిన ఏ ప్రభుత్వం నువ్వు కూడా సాగించలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చినటువంటి హామీలను చర్చలు జరిపి వాటిలో న్యాయబద్ధమైన హామీలను నెరవేర్చాలని వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా గట్టిగా డిమాండ్ చేస్తుంది పేర్కొన్నారు. ఉద్యోగస్తులను పర్మినెంట్ చేసే పక్షంలో వారి యొక్క వయసును పరిగణనలోకి తీసుకోవాలని షోకాజ్ నోటీసులు అంగన్వాడీల దృష్టికి రాకుండా గోడలపై అంటించడం చేసి షోకాజ్ నోటీసులు అమలు అయినట్లుగా ఉద్యోగస్తులను భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని ఈ సందర్భంగా అన్నారు. పార్టీలకు అతీతంగా న్యాయవంతమైనటువంటి కోరికలను తీర్చే విషయంలో ఒత్తిడి తేవాలని నాయకులు పై ఒత్తిడి తేవాలని అని కూడా అన్నారు. ఇండియా వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా పశ్చిమగోదావరి జిల్లా కన్వీనర్ ప్రజల పక్షాన నిలబడే పోరాడే పార్టీలకు మీలాంటి ఉద్యోగస్తులు మరియు ప్రజలు అండగా ఉండాలని డబ్బులు వెదజల్లే పార్టీలకు స్వస్తి పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా 18 వ వార్డు నాలుగో వార్డ్ నాలుగో వార్డ్ ఐదవ వార్డు సభ్యులు అయినా షకీల్ అహ్మద్ ఖలీల్ మక్బూల్ తాహిర్ ఉమర్, బలరాం పాల్గొన్నారు. గోపాలకృష్ణ య్య అంగన్వాడీలకు సంఘీభావం తెలిపేందుకు అవకాశం ఇచ్చిన గోపాలం శ్రీనివాస్ ఈ అవకాశం కల్పించిన జుత్తిగ గోపాలన్, ఇంజేటి శ్రీనివాస్ విజయలక్ష్మి సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు

# వీరవాసరంలో అంగన్‌వాడీలు

- చెడు వినకు, చూడకు, మాట్లాడకు రీతిలో నిరసన



**వీరవాసరం, జనవరి 12 (శ్రీచక్ర) :**




వీరవాసరంలో అంగన్వాడీలు శుక్రవారం విన్నుతా రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మాట్లాడుతూ 32 రోజులుగా ఆకలి బాధలతో కన్నీరుతో సమ్మె కొనసాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా చర్చల్లో సమస్యలు సఫ లం కావాలన్నారు. ఆడపడుచులు కన్నీరుతో ఉండకూడదు నేను ఉన్నాను నేను కన్నాను అని చెప్పిన జగన్ సంక్రాంత్రి పండగ రోజున ఆడపడుచులు కన్నీరుతో ఉండకుండా వాళ్ల కనీస వేతనం తెలంగాణ కన్నా వెయ్యి పెంచుతున్న నామిని నిలబెట్టుకుని గ్రాడ్యుటి అమలు చేసి పండుగ రోజున కుటుంబాలతో సంతోషంగా గడిపేటట్టుగా చర్చల్లో సఫ్లికృతం చేయాలన్నారు లేనియెడల మరింత ఉధృతంగా సమ్మె కొనసాగిస్తామన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- ఐటీడీఏ పీవో కావూరి చైతన్య

**చింతూరు, జనవరి 12 (శ్రీచక్ర) :**



చింతూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలను ఐటిడిఏ పిఓ కావూరి చైతన్య శుక్రవారం సందర్శించారు. హాస్పటల్ లోని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులను ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది యొక్క ఎఫ్ ఆర్ ఎస్ మరియు అటెండెన్స్ రిజిస్టర్లను తనిఖీ చేయడం జరిగింది. వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులను వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలలోని అన్ని వార్డులను పరిశీలించి రికార్డులను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ పుల్లయ్య పాల్గొన్నారు.

# డాక్టర ఎల్లాప్రగడ సుబ్బారావు జయంతి





**భీమవరం, జనవరి 12 (శ్రీచక్ర) :**

డాక్టర ఎల్లాప్రగడ సుబ్బారావు జయంతి సందర్భంగా ఎల్లాప్రగడ సుబ్బారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో శుక్రవారం జయంతి వేడుకలు నిర్వహించి, ఆస్పత్రిలోని పేషెంట్లకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ముందుగా ఎల్లా ప్రగడ సుబ్బా రావు విగ్రహానికి, ఫౌండేషన్ అధ్యక్షులు జూనియర్ మెంటే సుబ్బారావు ,ఆసుపత్రి సూపరిండెంట్ %సతీ .వీ%. వీరాస్వామి, పట్టణ ప్రముఖులు మెంటే పార్థసారధిలు పూలమాలలు వేసి మాట్లాడుతూ వైద్య రంగంలో అద్భుతమైన పరిశోధనలు చేసి, ప్రాణాంతకమైన ప్లేగు వ్యాధి, దీర్ఘకాలిక ఫైలేరియా వ్యాధుల నివారణకై అనేక మందులు కనుగొన్నారని, వారు కనిపెట్టిన మందులు అదే పేరుతో నేటికీ వినియోగంలో ఉన్నాయని, ప్రపంచవ్యాప్తిగా పేరుగాంచిన %సతీ%.ఎల్లా ప్రగడ సుబ్బారావు మన భీమవరం వాసి కావడం మన అదృష్టం అని నివాళులర్పించారు. సంఘ సేవకులు చేరుకోవడం చెరుకువాడ రంగసాయి ,అల్లు శ్రీనివాసులు మాట్లాడుతూ ఎల్లాప్రగడ సుబ్బారావు ఫౌండేషన్ సౌజన్యంతో ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు సంపూర్ణంగా రొట్టెలు పండ్లు పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మైలాబత్తుల ఐజక్ బాబు, మెంటే శ్రీనివాస్ స్వామి నాయుడు, అంగర వెంకట్, సతివాడ హరిబాబు, కొండ్రు శ్రీను, నేదునూరి గంగాధర్ తిలక్ ,దొంగ వెంకటేశ్వరరావు, వైద్యులు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎదైనా పండుగ దినాల్లో ధనవంతులతో పాటు పేదలు ఆనందంగా వుండేలా చూడాలి

- సంక్రాంతి పండుగ మన సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకలు.
- టీడీపీ ఇన్చార్జ్ సుబ్రహ్మణ్యం
- టిడిపి ఇంచార్జి ఇంట ముందస్తు సంక్రాంతి సంబరాలు.
- మహిళలకు రంగవల్లి పోటీలు విజేతలకు నగదు బహుమతులు.



**రామచంద్రపురం, జనవరి12 (శ్రీచక్ర) :**

ప్రభుత్వం ఏదైనా సంక్రాంతి పండుగ మూడురోజుల్లో దనవంతులతోపాటు పేదవాడు సైతం ఆనందంగా వుండేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఎంతయినా ఉందని అలాంటి సాంప్రదాయం తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కొనసాగేదని ప్రస్తుత పరిస్థితుల్లో ఆపరిస్థితి లేదని రామచంద్రపురం టిడిపి ఇంచార్జ్ రెడ్డి సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. ఈమేరకు శుక్రవారం చోడవరంలో టిడిపి ఇంచార్జి రెడ్డి సుబ్రమణ్యం ఇంట ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగువారి సంక్రాంతి పండుగలు మన సంస్కృతి సాంప్రదాయానికి ప్రతీకలని అలాంటి సాంప్రదాయ తెలువారి సోంతమని అన్నారు .నాడు దేశం ప్రభుత్వం హయాంలో సంక్రాంతి పురస్కరించుకుని ధనవంతుడు తో పాటు పేదవాడు సైతం ఆనందంగా ఉండాలన్న ఆలోచనతో సంక్రాంతికి సంక్రాంతి కానుక,రంజాన్ కి రంజాన్ తోఫా ,క్రిస్మస్ కు క్రిస్మస్ కానుకలు అందజేసామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వాటిని రద్దుచేయడం దురదృష్టకరమని సుబ్రహ్మణ్యం అన్నారు. కార్యక్రమంలో బాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా మహిళలు భారీగా తరలివచ్చి రంగవల్లులతో అక్కడ ఉన్న ప్రాంగణం అంతా పల్లె అందాలను తీసుకువచ్చారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు సైతం ప్రధానం చేశారు. అలాగే సంక్రాంతి పండుగలలో మొదటి పండుగ అయిన భోగిని గుర్తుచేస్తూ భోగి మంటలు, గంగిరెద్దులు, డూడూ బసవన్నల సందడి,కోడి పందాలు, కోలాటాలు ఇలా పలు రకాల తెలుగు సాంప్రదాయాలతో ఉట్టిపడేలా సాంస్కృతిక వైభవాన్ని కళ్ళముందుంచారు.రంగవల్లు లలో మొదటి విజేత జవ్వాది రాజేశ్వరి కి 10వేలరూపాయలు, ,ద్వితీయ బహహుమతి అనుసూరి భవానికి 5 వేలరూపాయలు, తృతీయ బహుమతిగా టి .దేవి సౌజన్యకు 3వేలరూపాయలు నగదు బహుమతులను టీడీపీ నేతల చేతంలు మీదుగా అందజేశారు.అదేవిధంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతీ మహిళకు చీర,స్వీట్ బాక్స్ ను ఈసందర్భంగా అందజేశారు.మహిళలు అత్యధిక సంఖ్య లో హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జీవితం యువతకు ఆదర్శం డా. చప్పిడి



**కరప,జనవరి 12 (శ్రీచక్ర) :**

స్వామి వివేకానంద జీవితాన్ని యువతకు ఆదర్శంగా తీసుకుని ఆయన మార్గంలో పయనించాలని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు చూచించారు. ఈమేరకు శుక్రవారం కాకినాడ గాంధీనగర్ అశ్విని హాస్పిటల్ వద్ద అలయన్స్ క్లబ్ ఆఫ్ స్వాతి హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం ముఖ్యంగా యువతకు ఆదర్శం అని భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. గురువు గారి కోరిక మేరకు అమెరికాకు వెళ్ళి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశారని అలాగే భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అని అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టిందని ఎంతో మంది అతనికి శిష్యులయ్యారని . పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి ఈయనే అని పేర్కొన్నారు తూర్పు దేశాల తత్త్వమును షికాగోలో జరిగిన ప్రపంచ మత జాతర (పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రెలిజియన్స్) లో 1893 లో ప్రవేశపెట్టారని, అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశారని, ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసు లోనే మరణించారని ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలై కొత్త మెహర్ శ్రీరాములు, అలై వనం ఉపేంద్రనాథ్, అలై మద్దా వికాష్, నాగమణి, శ్యామల, రేణుక, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం దళారుల పాలు..

**నామమాత్రంగా ప్రభుత్వ ధాన్యం కొలుగోలు కేంద్రాలు**

**చింతూరు, జనవరి12(శ్రీచక్ర) :**

విలీన మండలాలైన చింతూరు, విఆర్ పురం,కూనవరం, ఎటపాక మండలాల్లో రైతులు ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యం దళారుల పాలు అవుతుందని అల్లూరిసీతారామరాజు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య,చింతూరు మండల కన్వీనర్ డి వి ఎస్ రమణారెడ్డి (చిట్టిబాబు) విమర్శించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలపై బిజెపి నాయకులు ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఐకెపి కేంద్రాలు కొనుగోలు చేసిన ధాన్యానికి అధికారులు సకాలంలో ధాన్యం డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. చెల్లింపులు ఆలస్యం కావడంతో రైతులు దళారులను ఆశ్రయించడం జరుగుతుందని అన్నారు. దళారులు రైతులకు మద్దతు ధర కంటే తక్కువకు కోనుగోలు చేస్తూ,తూనికలో కూడా మోసం చేస్తున్నారని బిజెపి నాయకులు ఆరోపించారు. ఐకెపి కొనుగోలు చేసిన ధాన్యానికి సకాలంలో డబ్బులు అందేలా చూడాలని అలాగే దళారులు చేతిలో రైతులు మోసపోకుండా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కట్టం ముత్తయ్య, సవలం వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య పరిశుభ్రతలో ప్రభుత్వ పాలకులు పూర్తి వైఫల్యం





**ఆమ్ ఆద్మీ పార్టీ తిరుపతి అసెంబ్లీ కన్వీనర్**

**తిరుపతి, జనవరి12(శ్రీచక్ర) :**

బొంతల రాజేష్ రాయల్ చేపట్టిన సామాన్యుడి శంఖారావం ప్రజా చైతన్య యాత్ర 16 వ రోజు తిరుపతి నగరంలోని 15వ వార్డ్ నందు బైరాగి పట్టెడ ఆర్చ్ రోడ్డు, హదిరాంజీ కాలనీ , అన్నమయ్య సర్కిల్ ఆర్.సి. రోడ్ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరి బాలసుబ్రమణ్యం తో పాటు తిరుపతి జిల్లా అధ్యక్షులు పార్లమెంట్ మరియు పార్లమెంట్ కోఆర్డినేటర్ నీరుగట్టు నగేష్ లు పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అలాగే పలు ప్రాంతాల్లో అధ్వానంగా పేరుకుపోయిన చెత్తను పరిశీలించారు పూర్తిగా ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం తో పరిశుభ్రత లేదని ప్రజలు రోడ్ పై వెళ్ళాలంటే ముక్కులు మూసుకొని పోవాల్సివస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు . అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకున్నారు. పలువురిని పార్టీలోకి స్వచ్ఛందంగా సభ్యులుగా నమోదు చేశారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆదర్శ నాయకుడు అరవింద్ కేజ్రీవాల్ పాలనను ఆంధ్రప్రదేశ్ ప్రజలు కోరుకుంటున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు .ఆసక్తి కల్గిన వారు నాయకత్వ బాధ్యతలు చేపట్టుటకు పార్టీలోకి ఆమ్ ఆద్మీ పార్టీ ఆకర్ష్ అందరికీ ఆహ్వానిస్తున్నదని తెలియ జేశారు.కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నీలా విజయభాస్కర్ ,యువజన నాయకులు అహ్మద్, విద్యార్థి నాయకులు అంజి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కే.పీలో కారుణ్య నియామకాలు అమలు చేయాలి

- అర్హులందరికీ ప్రమోషన్స్ కల్పించాలి
- వైయస్సార్ కేపీలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జితో నిరసన

**కోట, జనవరి12(శ్రీచక్ర) :**



కోట మండలంలో స్థానిక వైయస్సార్ కే పి(వైయస్సార్ క్రాంతి పథకం) కార్యాల యంలో భోజన విరామ సమయంలో వైయస్సార్ క్రాంతి పథకం స్థానిక అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనే జర్ సీహెచ్. రత్నయ్య నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక వైయస్సార్ క్రాంతి పథకం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూసర్ఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయాలని, అదేవిధంగా పే స్కేల్, కారుణ్య నియామకాలు అమలు చేయాలని రిటైర్మెంట్ వయసు 60 నుండి 62 కు పెంచాలని, అర్హులందరికీ ప్రమోషన్స్ కల్పించాలని, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ సొసైటీ పావర్టీ,జాయింట్ యాక్షన్ కమిటీ వారికి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా సర్ఫ్,జేఏసీ పిలుపుమేరకు భోజనం విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.

# చేనేత కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన దినోత్సవం, వివేకానంద జయంతి



**వరదయ్యపాలెం, జనవరి12(శ్రీచక్ర) :**

తిరుపతి జిల్లా, వరదయ్యపాలెం కృష్ణ అసోసియేట్స్ కార్యాలయం నందు, చేనేత కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రపంచం లోనే అత్యధిక యువజనులు కలిగిన భారత దేశం,ప్రపంచానికి మార్గనిర్దేశం చేసే స్థాయికి ఎదగాలి అని,ఆధునిక ప్రపంచంలో పెరుగుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుంటూ, భారతీయ సంస్కృతి,సంప్రదాయాలపై మక్కువ పెంచుకోవాలి అని అన్నారు.చేతి వృత్తుల ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు. భారతదేశ రైతాంగం బాగుంటేనే,రెండవ అతిపెద్ద కుటీర పరిశ్రమ ఐన చేనేత కూడా బాగుంటుందని,చేనేత వస్త్రాలు ధరిస్తూ ఆరోగ్యం-హుందాతనం అనుభవం పొందాలని కోరారు. నేడు పెద్ద పెద్ద హెూటల్ లలో మట్టి పాత్రలు దర్శనం ఇందుకు నిదర్శనం అన్నారు.భారతీయ సంస్కృతి,సంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకుంటూ, రాబోయే తరాలకు అందించేందుకు నేటి యువత, సద్గుణ సంపన్నులుగా కంకణ బద్దులు కావాలని అన్నారు.ఈ కార్యక్రమం లో చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల వాసు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుత్తి త్యాగరాజు,కార్యదర్శి గులపల వెంకటరమణయ్య,తిరుపతి జిల్లా అధ్యక్షుడు జక్కల మునస్వామి,బుర్రా కృష్ణమూర్తి,మండల కన్వినర్ మాచర్ల శేఖరయ్య,ఇందిరానగర్ కో ఆర్డినేటర్ బీరక వెంకటరాయులు తదితరులు పాల్గొన్నారు.

# రూ 15 లక్షలు 20వేలతో పంపు చెట్లు పంపిణీ : ఎంపీపీ



**బాలాయపల్లి, జనవరి12(శ్రీచక్ర) :**

15 లక్షల 20 వేలుతో 15 మంది లబ్ధిదారులకు వైయస్సార్ జలకల ద్వారా పంపుసెట్లు పంపిణీ చేయడం జరిగిందని ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయం వద్ద ఉపాధి హామీ పథకం క్లస్టర్ ఏపీ డి జి వరప్రసాద్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడు భూములు సాగు బొమ్మలు గా మారెందుకు వైయస్సార్ జలకల ఎంతో ఉపయోగకరమన్నారు. 2ఎకరాల 50 సెంట్లు భుమి ఉన్న ప్రతి రైతుకు జలకళ పథకం వర్తిస్తుందన్నారు తాసిల్దార్ కార్యాలయం నుంచి చిన్న సన్న కారు రైతు అనుమతి పత్రం ఉంటే ఈ పథకం కి ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకుంటే వస్తుం దని తెలియజేశారు. అనంతరం మండలములోని 15 మంది రైతులకు మొదటి విడత కంప చెట్లు మంజూరు అయ్యాయని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో మృత్యుంజయరావు, మాస్టర్ వెరిఫికేషన్ డిఆర్పి రాఘవేంద్ర, ఉపాధి హామీ పథకం సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలు విధులకు రాకపోతే చర్యలు తప్పవు సీడీపీవో



**బాలాయపల్లి, జనవరి12(శ్రీచక్ర) :**

అంగన్వాడి కార్యకర్తలు,హెల్పర్లు శనివారం నుంచి విధులకు హాజరు కాకపోతే ఏకపరమైన చర్యలు తీసుకుంటామని సంక్షేమ శాఖ సిడిపిఓ శంషాద్ బేగం పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని 72 అంగన్వాడి కార్యాలయాలకు అంగ న్వాడీలు విధులకు హాజరుకావాలని నోటీసులు కర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద పిల్లలు పౌష్టికాహారం లేక అల్లాడిపోతున్నారు విధులకు హాజరు కాని వారిపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అంతేకాకుండా పోస్టుల ద్వారా ప్రతి అంగనవాడి కార్యకర్తకు హెల్పర్లకు నోటీసులు పంపడం జరిగిందన్నారు. శనివారం నుంచి అంగన్వాడీ కార్యాలు నిర్వహించి పోతే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పోలమ్మ రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

# ఈ నెల 22న ఫైనల్ ఓటర్ల జాబితా ప్రచురణ

- ఓటింగ్ యంత్రాల వినియోగం పై అవగాహన కల్పించండి : జిల్లా కలెక్టర్



**తిరుపతి, జనవరి12(శ్రీచక్ర) :**

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 మేరకు జిల్లాలో అన్నిరకాల దరఖాస్తులు 415234 అందాయని క్షేత్రస్థాయి పరిశీలనలో 70876 తిరస్కరించడం జరిగిందని, 343663 ఆమోదించడం జరిగిందని 695 దరఖాస్తులు పరిశీలనలో వున్నాయని జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో 21 వ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఎప్పటికప్పుడు ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ -2024 ప్రకారం ఇంటింటి సర్వే, దరఖాస్తుల పరిశీలన చేపట్టి పరిష్కరించడం జరిగిందని అన్నారు.జంక్ మరియు జీరో డోర్ నెంబర్లు 31,073 పరిశీలనలో సాంకేతిక కారణాలతో 519 మాత్రమే ఆగివున్నాయని త్వరగా పరిష్కారం జరుగుతుందని తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో ఓటింగ్ యంత్రాల ప్రచార వాహనాలు తిరుగుతున్నాయని ప్రజలు అవగాహన నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో బిజెపి పురుషోత్తం నాయుడు, టిడిపి మనోహరాచారి, వైఎస్ ఆర్ సిపి చంద్రమౌళి, ఆర్డిఒ లు నిశాంత్ రెడ్డి, చంద్రముని, శివశంకర్ రెడ్డి, స్పెషల్ డిప్యూటి కలెక్టర్లు శ్రీనివాసులు, కోదండరామి రెడ్డి, తహసిల్దార్ వెంకటరమణ, సెక్షన్ తహసిల్దార్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జనవరి 15 నుండి శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునఃప్రారంభం

**తిరుమల, జనవరి12(శ్రీచక్ర) :**

పవిత్రమైన ధనుర్మాసం జనవరి 14వ తేదీ ఆదివారం ముగియనుండడంతో జనవరి 15వ తేదీ సోమవారం నుండి తిరుమల శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ పునఃప్రారంభం కానుంది. గత ఏడాది డిసెంబరు 17వ తేదీ తెల్లవారుజామున 12.34 గంటలకు ధనుర్మాస ఘడియలు ప్రారంభం కావడంతో శ్రీవారి ఆలయంలో సుప్రభాతం స్థానంలో గోదా తిరుప్పావై పారాయణం కొనసాగింది. అయితే జనవరి 14వ తేదీ ధనుర్మాస ఘడియలు పూర్తికానుండటంతో, జనవరి 15వ తేదీ నుండి యథాప్రకారం శ్రీవారి ఆలయంలో సుప్రభాత సేవ నిర్వహిస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించవలసినదిగా మనవి. అదేవిధంగా జనవరి 16వ తేదీన ఉదయం శ్రీవారి ఆలయంలో గోదాపరిణయోత్సవం, మధ్యాహ్నం పార్వేటమండపం వద్ద పార్వేట ఉత్సవం జరుగనున్నాయి.

# రాష్ట్రంలో మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి

- రైతులకు రుణమాఫీ, రైతులకు గిట్టుబాటు ధర చేసిన ఘనత కాంగ్రెస్ తోనే సాధ్యం
- కోటలో కరపత్రాలను అందజేస్తున్న మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్



**కోట, జనవరి12(శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వ పాలనలో మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి అంటూ డోర్ టు డోర్ తిరిగి ప్రజలకు అందజేస్తున్న మాజీ కేంద్రమంత్రి చింతా.మోహన్ ఆధ్వర్యంలో కరపత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా శుక్రవారం కోట మండలంలోని దళితవాడ, గాంధీ బొమ్మ సెంటర్,కోట బజారు,కోట క్రాస్ రోడ్డు సమీపంలో స్థానిక పలువురు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, సభ్యులు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి పూర్తిగా అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం మాజీ కేంద్ర మంత్రి చింతా.మోహన్ మాట్లాడుతూ జీఎస్టీ నిరుద్యోగాన్ని తగ్గించే స్థాయిని,ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా ఇవ్వగలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, అదేవిధంగా అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు,శ్రీ సిటీ కార్మికుల సమస్యలపై హామీ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు.ప్రస్తుతము సర్పంచులకు నిధులు లేవు, విధులు,నిధులు యధాతధం.ఈ నేపథ్యంలో తప్పకుండా నిరుద్యోగం బాగా పెరిగి ప్రతి ఒక్కరికి నిరుద్యోగ భృతి తయారయిందని,రైతులకు రుణమాఫీ,గిట్టుబాటు ధర కాంగ్రెస్ తోనే సాధ్యం అని అన్నారు.అదేవిధంగా దుగరాజపట్నం,మన్నవరం కాళహస్తి,నడికుడి ప్రాజెక్టులు పూర్తి కావడం, అంతేకాకుండా తెలంగాణ, కర్ణాటకలా ప్రతి మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,సిలిండర్ 500 రూపాయలకు,నిరుద్యోగ భృతి,నిరుపేదలకు 10 కిలోల ఉచిత బియ్యం,200 యూనిట్లు ఉచిత కరెంట్, పింఛన్ల పెంపు రైతు రుణమాఫీ గ్యారెంటీగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.చివరగా అందరం చేయి చేయి కలుపుదాం కాంగ్రెస్ ఆంధ్ర కేంద్రంలోనూ గెలిపిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పంటా.శ్రీనివాసులు రెడ్డి, కాంగ్రెస్ కోట మండల అధ్యక్షులు కర్లపూడి.సుధా,దయాకర్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
తిరుపతి

# గూడలిలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం

- ఉప సర్పంచ్ పల్లె మల్లు. విజయ సారధి రెడ్డి, పంచాయతీ సెక్రటరీ కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు




**కోట, జనవరి12(శ్రీచక్ర) :**

కోట మండలంలోని గూడలి పంచాయతీ పరిధిలో స్థానిక సచివాలయ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని స్థానిక కోట ఎంపీడీవో భవాని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా బిజెపి నాయకులు హాజరవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమాలు కాకుండా కేంద్ర ప్రభుత్వము నుండి మరెన్నో సంక్షేమ పథకాలు లబ్ధి పొందుతున్నారనే విషయాన్ని ప్రజలందరూ పూర్తిగా అవగాహన చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం బిజెపి యూత్ ప్రెసిడెంట్ పరశురాం సాయి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు రాకపోతే తమకు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా రైతులు పంటలకు పిచికారి చేసే విధానం డ్రోన్ ద్వారా ప్రత్యక్షంగా చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భవాని,కోట బిజెపి యూత్ ప్రెసిడెంట్ పరశురాం సాయి, కోట మహిళా మోర్చా అధ్యక్షురాలు మంగమ్మ,సర్పంచ్ ఉడపల.ఆదెమ్మ,పంచాయతీ కార్యదర్శి కిరణ్,ఉప సర్పంచ్ పల్లె మల్లు.విజయ సారధి రెడ్డి,వైయస్సార్ క్రాంతి పథకం ఏపీఎం రత్నయ్య,అంగన్వాడి ప్రాజెక్టు సిడిపిఓ ముని కుమారి,పలు శాఖల అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాటని నిలబెట్టాలని డిమాండ్



**సూళ్లూరుపేట ప్రతినిధి, జనవరి12(శ్రీచక్ర) :**

సూళ్లూరుపేటలో అంగన్‌వాడీ కార్మికుల సమ్మె 32వ రోజుకు చేరింది. కార్మికులు వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లుగా మెయిన్ సెంటర్ గుర్తించాలని, గ్రాట్యువిటీ ప్రవేశపెట్టాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి సిఐటియు తిరుపతి జిల్లా సిఐటియు అధ్యక్షులు బాలసుబ్రమణ్య జిల్లా సిఐటియు కమిటీ మెంబర్ మునిరాజా హాజరై అంగన్వాడి కార్మికుల డిమాండ్లు న్యాయబద్ధమైనవి అంతేకాకుండా ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో వారి డిమాండ్లు ఆరు నెలలలో తీరుస్తానని మాట ఇచ్చారని, తప్పనిసరిగా ప్రభుత్వం తీర్చాలని తెలియజేశారు. ఈరోజు కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు డప్పు కళాకారులు హాజరై వారి సంఘీభావాన్ని ప్రకటించారు.

## జీర్ణ సమస్యలని తరిమికొట్టే టిప్?

మలబద్ధకం అనేది మన మానసిక , శారీరక ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే ప్రధాన సమస్య. మలబద్ధకం విశ్రాంతి లేకపోవడం, ఉబ్బరం ఇంకా జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. మలవిసర్జన అంటే మన శరీరాన్ని శుభ్రపరచడం. మనం ఏది తిన్నా కూడా అది జీర్ణమైనప్పుడు పోషకాలు శరీరంలోకి చేరి వ్యర్థ పదార్థాలు మిగిలిపోతాయి. ప్రేగు కదలిక శరీరం నుండి ఈ వ్యర్థాలను ఈజీగా తొలగిస్తుంది. శరీరం నిర్విషీకరణలో మలం ఖచ్చితంగా ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. రెగ్యులర్ ప్రేగు కదలికలు శరీరం పనితీరును బాగా మెరుగుపరుస్తాయి. చెడు ఆహారం, దిగజారుతున్న జీవనశైలి ఇంకా ఒత్తిడి మన ప్రేగు కదలికలను ఖచ్చితంగా చాలా ప్రభావితం చేస్తాయి. ఈ ప్రేగు కదలికలు తీవ్రమైతే, మీరు ఖచ్చితంగా మలబద్ధకం బారిన పడవచ్చు. మీ ప్రేగు కదలికలు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని మీరు కోరుకుంటే, ప్రతిరోజూ ఖచ్చితంగా ఎండుద్రాక్షను తినండి. ఎందుకంటే ఎండుద్రాక్ష వినియోగం మలబద్ధకం విషయంలో అద్భుత ప్రభావాన్ని చూపుతుంది. ఇది మలబద్ధకం నుండి ఉపశమనం కలిగించే పొడి ఆహారం. అందుకే అనేక వ్యాధులకు చికిత్స చేస్తుంది. ఎండుద్రాక్షలో యాంటీఆక్సిడెంట్లు, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ సి ఉన్నాయి, ఇవి శరీరాన్ని చాలా ఆరోగ్యంగా ఉంచుతాయి. మలబద్ధకాన్ని ఈజీగా నయం చేస్తాయి. ఎండుద్రాక్షలో ఫైబర్ చాలా పుష్కలంగా ఉంటుంది, ఇది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో ఖచ్చితంగా చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఎండుద్రాక్షను నీటిలో నానబెట్టి రోజూ తీసుకుంటే, కడుపులో గ్యాస్, అజీర్ణం, అసిడిటీ నుండి ఈజీగా ఉపశమనం పొందవచ్చు. ఎండుద్రాక్ష తీసుకోవడం అనేది మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. అందుకే మీకు ఎసిడిటీ సమస్య ఉంటే ఎండు ద్రాక్షను తీసుకోవాలి. జీర్ణ శక్తి కోసం సరైన ప్రేగు కదలికను కొనసాగించాలి. అలా చెయ్యాలంటే ఖచ్చితంగా ఎండుద్రాక్ష నీటిని త్రాగాలి. మీరు ఎండుద్రాక్షను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టి, ఉదయం పూట ఖాళీ కడుపుతో ఆ నీటిని తాగండి. ఇక మలబద్ధకం నివారణకు 9-10 ఎండుద్రాక్షలను పాలతో మరిగించి తినండి. ఈ మలబద్ధకం సమస్యను అధిగమించడానికి, ఎండుద్రాక్షను ఉదయం పూట ఖాళీ కడుపుతో ఖచ్చితంగా తినండి.



## జీడిపప్పు గురించి ఈ విషయాలు మీకు తెలుసా ?



డ్రై ఫ్రూట్స్ అనగానే అందరికీ మొదట గుర్తొచ్చేది జీడిపప్పు, బాదంపప్పు. జీడిపప్పును ఎక్కువగా తింటే కొవ్వు పెరిగి ఇంకా లావు అవుతారన్నది కేవలం అపోహ మాత్రమేనంటున్నారు నిపుణులు. అన్ని డ్రై ఫ్రూట్స్ తో కలిపి జీడిపప్పును కూడా తింటే.. సరైన పోషకాలు శరీరానికి అందుతాయి. కేవలం డ్రైఫ్రూట్స్ తోనే కాకుండా.. వివిధ రకాల వంటల్లోనూ జీడిపప్పును వాడుతుంటారు. డ్రైఫ్రూట్స్ రారాజు జీడిపప్పు. జీడిపప్పులో ప్రొటీన్, ఫైబర్, జింక్, మెగ్నీషియం, విటమిన్ బి, విటమిన్ కె, పొటాషియం వంటి ఎన్నో పోషకాలుంటాయి. జీడిపప్పును ప్రతిరోజూ ఒక మోతాదులో తీసుకుంటే రక్తహీనత తగ్గుతుంది. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది. మైగ్రేన్ తలనొప్పి, ఒత్తిడి, ఆందోళనతో బాధపడేవారు కూడా జీడిపప్పును తీసుకోవడం వల్ల మంచి ఫలితాలుంటాయి. జీడిపప్పు తింటే బరువు పెరగరు. తగ్గుతారు. జీడిపప్పు తింటే ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. కంటిచూపు మెరుగవుతుంది. చర్మం, జుట్టు ఆరోగ్యంగా తయారవుతాయి. సంతానలేమి సమస్యలు తగ్గుతాయి. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ఉంటాం. జీడిపప్పులో కొలెస్ట్రాల్ శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి.. తగిన మోతాదులో మాత్రమే తినాలి. ఎక్కువగా తింటే కొవ్వుపెరిగి శరీర బరువు పెరిగే అవకాశం ఉంది. అలాగే మలబద్ధకం సమస్య కూడా రావొచ్చు. నెయ్యిలో వేయించి ఉప్పు, కారం, మసాలాలు చల్లుకుని తింటే.. అది కాస్తా అనారోగ్యానికి దారితీయొచ్చు. అలాగని పచ్చిగా కూడా తినకూడదు. బాదంపప్పు మాదిరిగా.. నీటిలో నానబెట్టి తింటే.. దానివల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## రెడ్ రైస్ తిన్నారంటే ఆ రోగాలకు రెడ్ సిగ్నల్ పడ్డట్టే..!

ఈ మధ్యకాలంలో సాధారణ పాలిష్ చేసిన వైట్ రైస్ తినడంతో,వాటిలో ఉన్న అధిక కార్బోహైడ్రేట్ శరీరానికి ఎన్నో అనారోగ్య సమస్యలను తెచ్చిపెడుతుంది. వీటిని ముదుపుటలా తినడంతో అందులో ఉన్న కార్బోహైడ్రేట్స్ బ్యాలెన్స్ కాక అధిక బరువు పెంచడం,మలబద్ధకం, పొట్ట చుట్టూ కొవ్వు పేరుకు పోవడం వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతేకాక వీటిని తినడంతో మన రక్తంలోని గ్లూకోస్ లెవెల్స్ పెరగడంతో మధుమేహానికి గురి కావచ్చు. ఇటువంటి సమస్యలకు చెక్కు పెట్టడానికి రెడ్ రైస్ చాలా మంచిదని ఆహారనిపుణులు చెబుతున్నారు. అసలు ఈ రెడ్ రైస్ తినడం వల్ల ఎలాంటి రోగాలను దూరం పెట్టుకోవచ్చో తెలుసుకుందాం పదండి. ఎర్రబియ్యంలో ఆంథోక్యానిన్ అధికంగా వుండటంతో దానికి ఆ అందమైన ఎరుపు రంగు వస్తుంది. అంతే కాకుండా వాటిలో %దీ1,దీ%2,కాల్షియమ్,ఐరన్ పుష్కళంగా లభిస్తాయి. మరియు ఇందులో యాంటి ఫంగల్,యాంటి ఇన్ఫ్లమేటరీ ప్రాపర్టీస్ అధికంగా వున్నట్లు పరిశోదనలు చేసి మరీ నిరూపించారు. ఆయుర్వేద చికిత్సలో ఈ బియ్యాన్ని రక్తశాలి శంభోదిస్తారు. దీనిలో పిత్త,వాత,కఫ దోషాలను తొలగించే లక్షణాలున్నట్లు పేర్కొన్నారు. రక్తహీనతతో బాధపడే వారికి ఎర్రబియ్యంతో తయారు చేసిన డైట్ ని ఇవ్వడం వల్ల,ఇందులో పుష్కలంగా లభించే ఐరన్ కంటెంట్ రక్తహీనతను తగ్గిస్తుంది. సాధారణ తెల్లన్నం తినడంతో రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ మన రక్తంలో అమాంతం పెరిగి పోతాయి. దానివలన మధుమేహానికి గురవుతారు. డయాబెటిస్తో బాధపడే వారికి సైతం ఎర్రబియ్యాన్ని వారి డైట్ లో ఎలాంటి భయం లేకుండా ఇవ్వవచ్చు. ఎర్ర బియ్యంలోని సెలీనియం మరియు పొటాషియం ఎక్కువగా ఉండడం వల్ల,గుండె జబ్బులకు గురి కాకుండా ఉంటారు. ఏవైనా గుండె సమస్యలతో బాధపడే వారికి కూడా ఎర్రబియ్యంతో తయారుచేసిన పదార్థాలు ఇవ్వడం చాలా ఉత్తమం. సీజనల్గా వచ్చే రోగాలను తట్టుకోవాలంటే మన శరీరంలో రోగనిరోధక శక్తి చాలా ముఖ్యం. అటువంటి రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఎర్ర బియ్యం తీసుకోవడం చాలా ఉత్తమం. ఇందులోని ఈ యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ ఫంగల్ గుణాలు రోగనిరోధకశక్తిని పెంచుతాయి. అన్నం తినే ఆహారంలో సరైన క్యాల్షియం లేకపోవడం వల్ల చాలామందికి కాల్షియం డెఫిషియన్సీ వచ్చి, ఎముకలు గుల్లబారుతూ ఉంటాయి. అటువంటి వారికి ఎర్ర బియ్యంలో ఉన్న కాల్షియం చాలా బాగా ఉపయోగపడుతుంది. ప్రతి ఒక్కరూ ఎర్రబియ్యాన్ని ఒక పూట ఆహారంగా తీసుకోవడం వల్ల,చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## గూడూరు ఎమ్మెల్యేను పొగడ్తలతో ముంచెత్తి ఘనమైన వీడ్కోలు పలికిన వైసిపి నాయకులు



**గూడూరు రూరల్, జనవరి12(శ్రీచక్ర) :**

గూడూరు లో నూతన కూరగాయల మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎంఎల్సి లు మేరిగ,బల్లి, వైసిపి నాయకులు గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు కు వీడ్కోలు సభలా సాగిన కార్యక్రమం ఎమ్మెల్యే వరప్రసాదరావు ను పొగడ్తలతో ముంచేత్తిన ముఖ్య అతిథులు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ,గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర రావు ఏ ఎంసి చైర్ పర్సన్ యమున్నమ్మ ఇతర వైసిపి నాయకులు మరి గూడూరు ప్రజా ప్రతినిధి అంత మహానేత అయితే గూడూరు నియోజకవర్గానికి అధినేత కొత్త ఇన్చార్జిని ఎందుకు ప్రకటించినట్టు ఈరోజు గూడూరులో నూతన కూరగాయల మార్కెట్ ను గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాదరావు ఎమ్మెల్సీలు మేరిగ మురళీధర్,బల్లి కళ్యాణ్ చక్రవర్తి ఇతర వైసీపీ నాయకులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఈ వేదికపై వీరు మాట్లాడుతూ ఎమ్మెల్యే ను పొగడ్తలతో ముంచెత్తారు, గూడూరు నియోజకవర్గాన్ని వెలగపల్లి వరప్రసాదరావు ఎంతో అభివృద్ధి చేశారని తిరుగులేని నాయకుడని తమ ప్రసంగాలు పొగడ్తలతో ముంచెత్తడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి,ప్రస్తుత ఎమ్మెల్యే ఇంత మహానేత అయితే వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి గూడూరు నియోజకవర్గానికి కొత్త ఇన్చార్జిని ఎందుకు నియమిస్తారు? అని ఎమ్మెల్యే వరప్రసాదరావుకు వీడ్కోలు సభ లాగా కొనసాగిందని గుసగుసలాడుకుంటున్నారు,ఇదే సమయంలో ఎప్పుడూ ఎదుటివారిని మాట్లాడనీయకుండా, చులకనగా మాట్లాడే ప్రజా ప్రతినిధి ఈరోజు మాత్రం చాలా ముభావంగా, డల్ గా కనిపించడం తో అందరూ ఒకంత ఆశ్చర్యపోవడం ప్రజల వంతు అయింది.

## రా కదలిరా బహిరంగ సభల ద్వారా ప్రభుత్వ తీరును ఎండగడుతున్నారు

- మాజీ శాసన సభ్యులు, పాశిం సునీల్ కుమార్



**గూడూరు రూరల్ జనవరి 12 (శ్రీ చక్ర) :**

పార్టీ కార్యాలయం నందు మీడియాతో మాట్లాడుతు ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న అన్యాయాలను, అక్రమాలను ఎత్తిచూపేందుకు చంద్రబాబు నాయుడు గారు రా కదలిరా బహిరంగ సభల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సవాళ్లను, సమస్యలను ఎత్తి చూపుతున్నారు. ప్రభుత్వ అవినీతి, అన్యాయాలపై ప్రశ్నల వర్షం కురిపిస్తూ రాకదలిరా బహిరంగ సభలకు లక్షల సంఖ్యలో ప్రజలు పాల్గొని తెలుగుదేశం పార్టీని ఆశీర్వదిస్తున్నారు. వెల్లువెత్తిన జనవాహితో తెలుగుదేశం పార్టీ రెట్టింపు ఉత్సాహంతో దూసుకుని పోతుంది. మా నాయకుని సభలకు వచ్చే జనంను ప్రభుత్వం కు వణుకు పుడుతుంది. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విజయ ఢంఖా మోగించడం ఖాయం. రాబోయేది తెలుగుదేశం జనసేనా ప్రభుత్వమే. వైసీపీ ప్రభుత్వ పతనం ఖాయం ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత నిరుద్యోగులుగా మారారు రాష్ట్రంలో పరిశ్రమలు ఒక్కటి కూడా రాలేదు. ముందుగా ఉన్న పరిశ్రమలు వైసీపీ నాయకులు అవినీతికి పక్క రాష్ట్రాలకు తరలిపోయాయి. ఈ పాలనలో రాష్ట్రం ధ్వంసమైంది. ఇసుక, గ్రానైట్ ల మైనింగ్, క్వార్ట్జ్ ల పేరుతో లక్షల కోట్లు దోపిడీ చేశారు. అధికారంలోకి రాక ముందు ప్రచారంలో ఎన్నో హామీలు ఇచ్చి స్థానికంగా ఒక్క హమిను కూడా నెరవేర్చలేదు. గతంలో మేము చేసిన అభివృద్ధి తప్ప ఇక్కడ జరిగిన అభివృద్ధి ఏమి లేదు మన భూముల రికార్డులు తారుమారు చేసి వాటిని అమ్ముకునేందుకు వైకాపా ప్రభుత్వ కుట్ర చేస్తుంది. భూహక్కు చట్టం అమలైతే అనేక ఇబ్బందులు వస్తాయి. వాటిని కూడా ఈ అవినీతి ముఖ్యమంత్రి తాకట్టు పెట్టి రుణాలు తెస్తాడు ఇవన్నీ ప్రజలు చూస్తున్నారు రేపు జరగబోయే ఎన్నికలలో చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య సాంస్కృతిక విబాగం ప్రధాన కార్యదర్శి ఈశంశెట్టి నటశేఖర్, నియోజకవర్గ మైనారిటీ అద్యక్షులు ఎం డి అబ్దుల్ రహీం షణ్ముగం,యువత వేముల సునీల్,చందు తదితరులు పాల్గొన్నారు.

## నిద్రించినప్పుడు శరీరంలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా?

నేటి కాలంలో చాలా మంది ఏదో ఒక దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతున్నారు. వాతావరణ కాలుష్యంతో పాటు తినే ఆహారంలో క్వాలిటీ తగ్గడంతో అనేక రోగాలు దరిచేరుతున్నాయి. అయితే ఒక్కోసారి కొన్ని దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే ముందు శరీరంలో కొన్ని మార్పులు వస్తుంటాయి. వీటిని చాలా మంది తేలికగా తీసుకుంటారు. కానీ వెంటనే అప్రమత్తం కాకపోతే తీవ్ర ప్రభావం చూపే అవకాశాలున్నాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా నిద్రిస్తున్న సమయంలో ఈ లక్షణాలు వస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. లేకుంటే ఏం జరుగుతుందో తెలుసా? కాలం మారుతున్న కొద్దీ ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. దీంతో సాంప్రదాయ ఆహారానికి బదులు వెస్ట్రర్న్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారు. మరోవైపు వాతావరణంలో కాలుష్యం తో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చాలా మంది ఏదో ఒక జబ్బుతో బాధ పడుతున్నారు. ఇటీవల కాలంలో మధుమేహం, బీపీ లాంటి వ్యాధులు తప్పనిసరిగా మారుతున్నాయి.